# శిష్టకరణం లేఖ

శిష్టకరణ సంఘం వారి వార్త లేఖ

సంపుటి 5, సంచిక 3 | ఫిబ్రవరి, 2025 | పుటలు 30

## ఈ సంచికలో…


| | |
|---|---|
| 2-6 | సమాజ వార్తవాహిని |
| 7-9 | కీర్తి కిరీటాలు |
| 10 | సంపాదకీయం |
| 10 | ముఖాముఖీ |
| 11-12 | ఆలంబన క్షేత్రం |
| 13-14 | బహిరంగ వేదిక |
| 14-15 | ఆంధ్ర ప్రదేశ్ |
| 16 | ప. బెంగాల్, ఛత్తీస్గఢ్, ఒడిశా |
| 17-19 | కలం స్నేహితులు |
| 19 | మీ మాట! |
| 20 | వ్యవస్థాపక సీమ |
| 21 | వివాహ వేదిక |
| 22 | ప్రతిభాస్థలి |
| 23 | మన యూట్యూబర్లు |
| 24 | భువన కరణం |
| 24 | ఆరోగ్యమస్తు |
| 25 | ఐక్యవేదిక పేజీ |
| | |


**అనుబంధ సంచిక:**
**కె.వై.సి & ఎ.ఐ.ఎస్.కె.ఎ.: Pgs 26-30**


*శిష్టకరణ స్థపతి, శిల్పి శ్రీ కె. పి. పట్నాయక్ లేఖ మీద అభిమానంతో, చేతి నుండి జాలువారిన సంక్రాంతి లక్ష్మి శుభాకాంక్షలు.*




### ఐక్యవేదిక యూట్యూబ్ ఛానెల్ ప్రారంభం!

పేజీ 23 చూడండి.




## కొన్ని అస్వీకారాలు

ఈ పత్రిక శిష్టకరణ సంఘానికి చెందిన ఒక స్వచ్ఛంద బృందం, శిష్టకరణం డిజిటల్ టీమ్ వారి ప్రచురణ. ఒక స్వచ్ఛంద గ్రూపు ప్రచురణగా, ఏ ఇతర అసోసియేషన్ తో ఎలాంటి అనుబంధం లేకపోగా, ఇది వాస్తవానికి, మన సమాజంయొక్క అన్ని అసోసియేషన్ లు మరియు గ్రూపుల నుంచి అప్ డేట్ లను మీకు తీసుకురావడానికి ప్రయత్నిస్తుంది.

ఈ పత్రికకు సంబంధించిన ఒక అంశం, చట్టబద్ధమైన నమోదు (రిజిస్ట్రేషన్) చేయడం గురుంచి చూస్తున్నాం. మా ప్రాథమిక అంచనా ప్రకారం ఈ పత్రికకు, 4 ముఖ్య కారణాల వల్ల, రిజిస్ట్రేషన్ అవసరం లేదు: (1) ఇది ఒక అంకాత్మక పత్రిక (డిజిటల్ మ్యాగజైన్), దీని కొరకు ప్రస్తుతం ఎలాంటి ప్రభుత్వ నిబంధనలు లేవు, (2) ఇది ముద్రిత పత్రిక కాదు, దేనికైతే RNI (రిజిస్ట్రార్ ఆఫ్ న్యూస్పేపర్స్ ఫర్ ఇండియా) యొక్క ఆమోదం అవసరం అవుతుంది (3) ఇది వాణిజ్య కార్యకలాపం కాదు, కేవలం మన సంఘం సభ్యుల సహకార స్వచ్ఛంద ప్రయత్నం, మరియు (4) ఇది ప్రైవేట్ ప్రసరణ కొరకు మాత్రమే, అంటే ఇది శిష్టకరణం సంఘ సభ్యులకు మాత్రమే ఉద్దేశించబడింది. అయితే, ఈ విషయంలో మేం సలహా తీసుకొనేందుకు సిద్ధంగా ఉన్నాం. స్పష్టత ఉంటె అన్ని చట్టబద్ధమైన ఆవశ్యకతలకు కట్టుబడి ఉంటామని పునరుద్ఘాటిస్తున్నాం.

ఇక ఇందులో ప్రచురించిన విషయాలకు వస్తే, ప్రతి విషయమూ, ప్రకటనలతో సహా, పబ్లిషింగ్ టీమ్ కు ఎలాంటి వాణిజ్య ప్రయోజనం లేకుండా ప్రచురింప బడుతుంది. ప్రతి విషయం మన సంఘ సభ్యుల నుంచి స్వచ్ఛందంగా వచ్చినవే, లేదా న్యూస్ మీడియా మరియు సోషల్ మీడియా (ఫేస్ బుక్, వాట్సాప్ వగైరా) లాంటి పబ్లిక్ డొమైన్ లో ఉన్న వనరుల నుంచి వచ్చినవి మాత్రమే.

ఏ విషయం మీదైనా మీకు ఏవైనా అభ్యంతరం ఉన్నట్లయితే, దయచేసి ఐక్యవేదిక డిజిటల్ టీమ్ ని సంప్రదించండి (వారి వివరాలు చివరి పేజీలో).

www.skiv.online

# సమాజ వార్తవాహిని

## సంక్రాంతి సంబరాల్లో శిష్టకరణాలు

1) విశాఖపట్నం జిల్లా శిష్ట కరణం సంఘం ఆధ్వర్యంలో ఆదివారం తే 05-01-2025 దీన అల్లిపురం శిష్టకరణ కల్యాణ మండపం నందు సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా శిష్టకరణ కుల సభ్యుల్లో పలువురికి సంక్రాంతి కానుక గా నిత్యవసర వస్తువులు,



స్వీట్లు, చీరలు అందజేశారు.

శిష్టకరణ జిల్లా సంఘం అధ్యక్షులు గౌరవనీయులు శ్రీ ఎస్. ఎన్. కే. మహంతి గారి అధ్యక్షతన జరిగిన కార్యక్రమం లో కార్మిక నాయకులు గౌరవనీయులు మంత్రి రాజశేఖర్ గారు మాట్లాడుతూ ప్రతిభ ఉన్నప్పటికీ ఆర్థిక ఇబ్బందులు వలన వివిధ రంగాల్లో మన వాళ్ళు రాణించ లేకపోతున్నారని వారికి తోడ్పాటు ను అందించాలన్నారు. సంక్రాంతి సందర్భంగా కొన్ని కుటుంబాలకు నిత్యవసర వస్తువులు అందించడం ఆనందదాయకం అన్నారు.

ఆంధ్రప్రదేశ్ శిష్టకరణ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్పర్సన్ గౌరవ కంటిమహంతి అనూషా పట్నాయక్ మాట్లాడుతూ శిష్టకరణ కుల సభ్యుల అభ్యున్నతి కోసం భవిష్యత్ లో మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. సమిష్టి కృషి తో అభివృద్ధి సాధ్యపడుతుందన్నారు.

ఆంధ్ర ప్రదేశ్ శిష్టకరణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీ ఆరికతోట చంద్రమౌళి గారు మాట్లాడుతూ శిష్టకరణ కులం లో అందరూ ఒక అవగాహన తో ముందుకు వెళ్తే కుల అభ్యున్నతి సాధ్యమవు తుందన్నారు. కులం గురించి ఖాళీ సమయాల్లో కొంత సమయం కేటాయించి, ఏ స్థాయి మీటింగు జరిగినా ఎవరు మీటింగ్ పెట్టినా తప్పనిసరిగా హాజరు కావాలని పిలుపు నిచ్చారు. హాజరైన కుటుంబాలతో గంగిరెద్దుకి సాంప్రదాయ బద్ధంగా పూజలు చేస్తూ ముందస్తు సంక్రాంతి సంబరాలు జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. అందరి కుటుంబాల్లో సంక్రాంతి వెలుగులు ప్రకాశించాలని ఆకాంక్షించారు.

శ్రీ ఎస్. ఎన్. కే. మహంతి గారు మాట్లాడుతూ ఓబీసీ సాధన ద్వారా వెనుకబడిన శిష్టకరణాలు అభివృద్ధి సాధించడానికి వీలుపడుతుందన్నారు. మహిళా సంఘం అధ్యక్షురాలు శ్రీమతి డబ్బీరు ప్రశాంతి పట్నాయక్ మాట్లాడుతూ అందరి జీవితాల్లో ఈ సంక్రాంతి కొత్త వెలుగులు తీసుకువచ్చి సిరి సంపదలతో వర్ధిల్లాలని కోరుకున్నారు.

ఈ కార్యక్రమం లో జిల్లా శిష్టకరణ సంఘం ప్రధాన కార్యదర్శి మంత్రి నరసింహమూర్తి, కోశాధికారి డి. ఎస్. ఎస్. ఎస్. కే హరనాథ్, వివిధ సంఘాల ప్రతినిధులు, హెచ్. ఎం. పాత్రో గారు, మానాపురం భాస్కరరావు గారు, జయతి ఉమామహేశ్వరరావు గారు, కే. మల్లికార్జున రావు (బుజ్జి), శేఖరమంత్రి శ్రీనివాసరావు, బగ్గాం శ్రీనివాసరావు, జక్కువ విజయగోపాల్ పట్నాయక్, మానాపురం శ్రీనివాసరావు, సిద్ధేశ్వర రావు, ప్రసాద్, కే. వరలక్ష్మి, జ్యోతి, మాధవి, సుభాషిణి, రమ, లత తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

2) శ్రీ పక్కి అరుణ్ సాయి పట్నాయక్ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం శిష్టకరణం ఫౌండేషన్ ఆఫీస్ వద్ద 50 మంది మహిళలకు చీరల పంపిణీ జరిగింది. శ్రీ అమరాం విశ్వేశ్వరరావు అధ్యక్షత వహించగా, చంద్ర నగర్ శిష్టకరణం సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యులు శ్రీ బర్లి రామానందం, శ్రీ మంత్రి వెంకట్రావు, శ్రీ పక్కి శేఖర్, శ్రీ అమరాం విశ్వేశ్వరరావు, శ్రీమతి డబ్బీరు గాయత్రి, శ్రీ శేఖర్ మంత్రి శ్రీనివాసరావు పాల్గొన్న ఈ కార్యక్రమంలో విచ్చేసినటువంటి 50 మంది మహిళలకు తమ తల్లిదండ్రులు కీర్తిశేషులు శ్రీ పక్కి నరసింగరావు మరియు శ్రీమతి రేణుక జ్ఞాపకార్థం వారి కుమారుడు శ్రీ పక్కి అరుణ్ సాయి పట్నాయక్ దంపతులు కుటుంబ సమేతంగా విచ్చేసి చీరల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణుని డిఓటి శ్రీమతి లీల కుమారి పాల్గొన్నారు. సంక్రాంతి సంబరాలు వేడుకగా జరిగాయి. వచ్చిన ఆహుతులు అందరికీ శ్రీ మానాపురం సురేష్ కుమార్, శ్రీ అమరాం విశ్వేశ్వరరావు స్వాగతం పలికి ఈ కార్యక్రమాన్ని ఆద్యాంతం నడిపించారు.







3) పార్వతీపురం పట్టణంలో ఆర్థికంగా వెనుకబడివున్న శిష్టకరణ కుటుంబాలకు "మనవాళ్ళకు మనసాయం" చే సంక్రాంతి సాయం అందజేయడం జరిగింది. జయబాబు గారి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని ఏభై శిష్టకరణ కుటుంబాలకు సంక్రాంతి సాయం పేరుతో దుస్తులు, కిరాణా సరుకులు, నగదు అందజేశారు. శిష్టకరణ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో దుస్తులను బెలగాం జయప్రకాష్ నారాయణ్ (జయబాబు) సమకూర్చారు. కాగా దీనికి అవసరమైన కిరాణా సరుకులు మరియు నగదును "మనవాళ్ళకు మనసాయం" వాట్సాప్ గ్రూపు అందజేసింది.

ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ శిష్టకరణసంఘం



కార్యదర్శి బెలగాం జయప్రకాష్ నారాయణ్ (జయబాబు) శిష్టకరణ సంక్షేమ సంఘం అధ్యక్షులు బెహరా గుంపస్వామి, కార్యదర్శి డొంకాడ లక్ష్మణరావు, కోశాధికారి బెహరా చంద్రశేఖరరావు, అడ్డాపుశిల ఆనందగజపతిరావు, పక్కి రవీంద్రనాథ్, ఉరిటి కిరణ్, బెహరా రమేష్ పాత్రుడు, బెలగాం చంద్రశేఖర్, రావుపల్లి తులసీదాసు, వాండ్రంగి దుర్గాప్రసాద్, రావుపల్లి రవికిరణ్, కరకవలస మురళీధరరావు, భోగెల దుర్గాప్రసాద్, బిత్రపాటి ప్రదీప్, నాగూరు వరప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

4) విజయనగరం పట్టణంలో, అయ్యన్నపేట జంక్షన్ లో ఉన్న మదర్ తెరిసా కిడ్స్ స్కూల్లో, మదర్ తెరిసా సేవా సంఘం & బ్లడ్ డోనర్స్ క్లబ్ మరియు మదర్ తెరిసా కిడ్స్ స్కూల్ సంయుక్తంగా, విజయనగరం పట్టణంలో ఉంటున్న నిరుపేదలకు ప్రతీ సంవత్సరం మాదిరీగా,



సంక్రాంతి పండగ సందర్భంగా, వాళ్ళు సంతోషంగా పండగ జరుపుకోవాలనే ఉద్దేశంతో, 25 మంది నిరుపేదలకు 12 రకాల నిత్యావసర వస్తువులు మరియు ఒక దుప్పటి ని మదర్ తెరిసా సేవా సంఘం అధ్యక్షులు

*(Continued on next page)*

# సమాజ వార్తవాహిని

## సంక్రాంతి సంబరాల్లో శిష్టకరణాలు

(Continued from previous page)

మరియు మదర్ తెరిసా కిడ్స్ స్కూల్ ప్రిన్సిపాల్ అయిన త్యాడ ప్రసాద్ పట్నాయక్ ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మదర్ తెరిసా సేవా సంఘం గౌరవ అధ్యక్షులు త్యాడ వేణుగోపాలం, మరియు సభ్యులు నూతన్ గారు, తనీష్, కీర్తన తదితరులు పాల్గొన్నారు.

5) బొబ్బిలి మండలం జగన్నాథపురం గ్రామంలో అది వారం నాడు సంక్రాంతి సంబరాలు కార్యక్రమంలో భాగంగా క్రికెట్ టోర్నమెంటు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమమును ముందుగా సర్పంచ్ ప్రతినిధి బొద్దల



సత్యనారాయణ బ్యాటింగ్ చేయగా ఎంపిటిసి సభ్యులు రౌతు తిరుపతిరావు బౌలింగ్ చేసి ప్రారంభించారు ఈ టోర్నమెంటు మూడు రోజులు ఉంటుంది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కనిమెరక సూర్యనారాయణ, ఉరిటి శంకరరావు, పొట్నూరి గణపతరావు, పప్పల గోపాలరావు పక్కి రవి, గ్రామంలో ఉన్న క్రికెట్ ప్లేయర్స్ పాల్గొన్నారు.



6) పాలకొండ శిష్ఠకరణ బంధు జనులకు 2025 కొత్త సంవత్సరం మకర సంక్రాంతి సందర్భంగా 50 మంది మన ప్రియ బందు జనులకు కిరాణా సరుకుల కానుకలు ఇవ్వడం జరిగింది. పాలకొండ పట్టణ శిష్టకరణ బంధుజనుల సహాయ సహకారములతో అందించడం జరిగింది.

7) 12-01-2025 దీన విజయనగరం లో ఆర్ & బి బంగ్లా దారిలో శిష్ట కరణ ఉద్యోగుల మరియు పెన్షనర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో 85 కుటుంబాలకు సుమారు 1500/- విలువ చేసిన ప్రతీ కుటుంబానికి ఐదు రోజుల కు సరిపోయిన ఆహార పదార్థాలను నేను విజయనగరం జిల్లా శిష్ట కరణ సంఘం అధ్యక్షులు గా చేసిన దగ్గర నుండి నేటివరకు (కరోనా) ఒక సంవత్సరం తప్ప పంపిణీ జరుగుతునే వుంది. సుమారు 13 సంవత్సరాలుగా సంక్రాంతి పండుగకు రెండు మూడు రోజుల ముందు ఆహార దినుసుల పంపిణీ జరుగుతునే వుంది. అధ్యక్ష కార్యదర్శుల ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమంలో నేను కూడా పాలుపంచుకొనడమైనది. ఈ పంపిణీ కార్యక్రమం ఎంప్లాయీస్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ బలివాడ బాల బాస్కరరావు గారు ప్రధాన కార్యదర్శి శ్రీ యస్. పి. దూళికేశ్వర రావు మరియు కార్యవర్గ సభ్యులు మరియు గౌరవ మెంబర్స్ సహకారంతో మంచి క్రమశిక్షణ తో జరిగినది. ఈ కార్య క్రమంలో గౌరవ కుల పెద్దలు శ్రీ మురహరి రావు విశ్వేశ్వర రావు గారు నేను శ్రీ బాంధవరావు శ్రీ యం. పి. తిరుపతి రావు శ్రీ కుప్పిలి శ్రీనివాస రావు శ్రీ కుప్పిలి శశిభూషణ రావు గారు పట్టణ శాఖ అధ్యక్షులు కె. సంజీవరావు శ్రీ రవి కుమార్ గారు లోచెర్ల ప్రభాకర రావు యస్. నగేష్ శ్రీ సునీల్ జి. యల్. వి. రమణమూర్తి మానాపురం సత్యారావు గారు గణేష్ బలివాడ నందికేశ్వర రావు పెద్దలు వి. వి. నాగభూషణం శ్రీధర్ నాని మధు యు. ప్రదీప్ తదితరుల ఆధ్వర్యంలో జరిగింది. ఇంత చక్కగా కార్యక్రమాన్ని నిర్వహించిన ఎంప్లాయీస్ యూనియన్ కార్యవర్గానికి కుల పెద్దలు అందరికీ దాతలందరికీ పేరు పేరున హృదయ పూర్వక అభినందనలు మరియు శుభాకాంక్షలు.

ఇదే రీతిలో ప్రతి సంవత్సరం ఎక్కువ మంది సహకారం తో ఇంకా ఎక్కువ సంఖ్య లో పంపిణీ జరిగేటట్టు చూడాలని కోరుకుంటూ మన కులానికి ఇంకా మెరుగైన సేవలు అందించేందుకు కృషి జరగాలని కోరుకుంటూ

హృదయ పూర్వక శుభాకాంక్షలతో...

ఆరికతోట చంద్రమౌళి రాష్ట్ర అధ్యక్షులు

8) 13.01.2025 భోగి పండగ పర్వదినం పురస్కరించుకొని రాజాం దరి కంచరానవద్ద కీ శే ఏవి జగన్నాదరావు పట్నాయక్ గారి విగ్రహం వద్ద పట్నాయక్ గారి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు, కుమారుడు ఏవి నాగార్జున గారు, చిన్న కుమారుడు ఏవి కృష్ణార్జున గారు, ఇరువురు వేరు వేరు సమాయాల్లో ఉదయం, సాయంత్రం సుమారు రెండూవేల మంది రాజాం పరిసర ప్రాంతాల్లో ఉన్న



పేదలకు బట్టలు, దుప్పట్లు, ఆహారపొట్లాలు, వాటర్ బాటల్స్ అందించి వారి ఉదారతను చాటుకున్నారు

ఉదయం చిన్న కుమారుడు కృష్ణార్జున దంపతులు తన జెకే టైల్స్ వద్ద ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఏం ఎల్ ఏ గౌ శ్రీ కొండ్రుమురళి మోహన్ గారు హాజరై కార్యక్రమం ప్రారంభించిరి... రాజాం శిష్టకరణ సంఘం ప్రముఖులు... బంధువులు,హాజరై రాజాం పరిసర ప్రాంత పేద ప్రజలకు దుప్పట్లు, బట్టలు పంచిపెట్టిరి మధ్యాహ్నం మూడు గంటలకు కీ శే ఏవిజే గారి విగ్రహం వద్ద పెద్ద కుమారుడు శ్రీ ఏవి నాగార్జునగారి దంపతులు నిర్వహించిన ఈ కార్యక్రమం లో పెద్ద ఎత్తున కుటుంబ సభ్యులు, బంధువులు, పరిసర ప్రాంతం గ్రామ ప్రజలు హాజరైరి. ఈ రెండు కార్యమాలు అధ్యంతం కీ శే ఏవిజే గారి సతీమణి శ్రీమతి లీలాకుమారి గారి అధ్యక్షత నిర్వహించారు. ప్రాంగణం వద్ద భారీ క్యాడ్లు ఏర్పాటు చేసి, క్రమశిక్షణతో టోకెన్స్ మంజూరు చేసి, వచ్చిన ప్రతీ ఒక్కరికీ, బట్టలు, దుప్పట్లు, ఆహారపొట్లాలు, వాటర్ బాటిల్స్ అందించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు శ్రీ నందిగాం శ్రీనివాసరావు గారి దంపతులు, శ్రీ గోపాలారావు దంపతులు, ఏవిజే గారి అమ్మ గారు, రమణమ్మ గారు, విఠల్ గారు, రమేష్ గారు, కుప్పిలి గణేష్, ఎపి శ్రీను, వాండ్రంగి వెంకటేష్, ప్రసాద్, ఉమా, శంకర్రావు, నాగరాజు, స్థానిక రాజాం శిష్ట కరణసంఘం ప్రముఖులు, ఇతర కుటుంబ సభ్యులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



9) 2020 వ సంవత్సరం నుండి పలు సేవా కార్యక్రమాలతో శిష్టకరణం కమ్యూనిటీలో ప్రతిభాపాటవాలు ప్రదర్శిస్తున్న అనేకమంది చిన్నారులను మరియు విద్యార్థులను ప్రోత్సహిస్తూ, పలు ఉన్నత పదవులలో ప్రతిభ కనబరుస్తున్న అనేకమంది శిష్టకరణం ప్రముఖులను సన్మానించడం వారి గురించిన విషయాలను అందరికీ తెలియపరచడం చేస్తూ ఉన్న అనేక చిత్రాలను పొందుపరుస్తూ గత సంవత్సరం ఒక సంచిక ముద్రించారు శిష్టకరణం యువత మరియు ఫౌండేషన్. ఇప్పుడు వివిధ ప్రాంతాలలో ఉన్న మన వారి అందరి పేర్లు ఫోన్ నెంబర్లు వారి కుటుంబాలను మరియు వివిధ సంఘాల కార్యవర్గ సభ్యుల ఫోన్ నెంబర్లను సేకరించి కొంతమంది వ్యక్తుల జీవిత గాథలను తెలియజేస్తూ ఈ సంవత్సరం ప్రత్యేక కరదీపిక ప్రింట్ చేశారు.

ఈ ఫౌండేషన్ కరదీపికను విశాఖపట్నం నగర పోలీస్ కమిషనర్ శ్రీ శంఖబ్రత బాగ్జీ గారి చేతుల మీదుగా

(Continued on next page)

# సమాజ వార్తవాహిని

## సంక్రాంతి సంబరాల్లో శిష్టకరణాలు

*(Continued from previous page)*

మరియు శిష్టకరణ ప్రముఖ రాజకీయ నాయకులు శ్రీ బెహరా భాస్కర రావు గారి చేతుల మీదుగా ఈ పుస్తకాన్ని



ఆవిష్కరింపజేశారు.

శిష్టకరణం యువత మరియు ఫౌండేషన్ ప్రత్యేక సంచికను ఉచితంగా అన్ని సంఘాల వారికి మానాపురం సురేష్ కుమార్ మరియు వారి బృందం అందజేశారు.

10) శ్రీ జక్కువ విజయ గోపాల్ పట్నాయక్, శ్రీమతి మాదవి దంపతుల పుత్రిక జాబిలమ్మ సంక్రాంతి సంబరాలు సందర్భంగా ఏయూ ఇంజనీరింగ్ గ్రౌండ్స్ లో జరిగిన ముగ్గుల పోటీలో గెలుపొందారు. రాజ్యసభ మాజీ సభ్యులు శ్రీ జి.వి.ఎల్. నరసింహారావు గారి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలో ఆయన చేతుల మీదుగా జాబిలమ్మ ₹ 10,116/- నగదు బహుమతి పొందారు. జాబిలమ్మ ప్రస్తుతం ఎం.బి.బి.ఎస్ చదువుతున్నారు. సాంప్రదాయ నృత్యం లో ప్రావీణ్యత గల జాబిలమ్మ ముగ్గుల విజేత గా నిలవడం అభినందనీయం



11) నరసన్నపేట మండలములోని పారశెల్లి పంచాయతీ గ్రామంలో ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు నిర్వహించారు గ్రామానికి చెందిన డబ్బీరు సోదరులు ఆర్కిటెక్ శ్రీ డబ్బీరు కిషోర్ చంద్ర పట్నాయక్, పంచాయతీ సర్పంచ్ శ్రీ డబ్బీరు కిరణ్ చంద్ర పట్నాయక్ పంచాయతీ పరివేక్షకుడు శ్రీ డబ్బీరు కరణ్ పట్నాయక్ సాకారంతో నిర్వహించిన సంబరాలకు ముఖ్య



అతిథిగా ఎమ్మెల్యే కు డ బ్బీరు సోదరులు గజమాలతో ఆహ్వానం పలికారు.

అనంతరం గ్రామానికి చెందిన నిరుపేదలకు వస్త్రాలు నిత్యవసర వస్తువులు కిరాణ సామాగ్రి పంపిణీ చేశారు అలాగే పదవ తరగతిలో కనిపించిన ఇద్దరు విద్యార్థులకు తన తండ్రి పేరు మీద నగదు చేశారు అందించారు. 13 గ్రామాలకు క్రికెట్ వాలీబాల్ కిట్స్ అందించారు. పరసిల్లి పంచాయతీని ప్రగతి పథంలో రాణింప చేస్తున్న డబ్బీరు సోదరులకు హృదయపూర్వక మైన కృతజ్ఞతలు ఎమ్మెల్యే తెలియజేశారు.

12) శ్రీ సదాశివుని శ్రీనివాస్ పట్నాయక్, శిష్టకరణం రచయిత, సినీ దర్శకుడు, సొంత గ్రామంలో సంక్రాంతి సంబరాలు గురించి మరియు ఉత్తరాంధ్రలో ముఖ్యంగా శ్రీకాకుళం తెలుగు ఉచ్చారణలో గ్రామం నుండి బయలుదేరినప్పుడు ఎంత ఉద్వేగభరితంగా ఉంటుందో .. మాట్లాడిన వీడియో దయచేసి ఈ లింక్‌లో వినండి.

https://youtu.be/fIw1GLy6mPI?si=ejIgqqzNN5CDmQQa

*సేకరణ & సంకలనం - జన్నుమహంతి వెంకట చంద్రబాబు*

## శిష్టకరణ రచయితలు రాసిన విలువైన పురాతన పుస్తకాలు అప్లోడ్

శిష్టకరణ సభ్యులందరికి సంక్రాంతి పండగ కానుకగా మన శిష్టకరణ రచయితలు రాసిన విలువైన పురాతన పుస్తకాలు (1935 సం నుండి ప్రచురింపబడినవి) శిష్టకరణం ఐక్యవేదిక వెబ్ సైట్ లో అప్లోడ్ చేయడం జరిగింది. వీటిని ఉచితంగా చదువుకోగలరు, సేవ్ చేసుకోగలరు. ఆ వెబ్ సైట్ లింకు దిగువతెలిపాము:

https://skiv.online/page.php?ch=16

ఇక్కడ ఈ 8 పుస్తకాలు పెట్టడం జరిగింది:

1. ఆర్తరక్షామణిశతకం (1935) - బెహరా అనంత రామయ పట్నాయక్
2. రేవతి (నాటకము) (1946) - మానాపురం అప్పారావు పట్నాయక్
3. రామభద్రశతకం (1938) - బలివాడ సింహాచలం పట్నాయక్
4. ఆమె వ్యభిచారిణా? (1946) - మానాపురం అప్పారావు పట్నాయక్
5. యంగ్ విడో (1943) - మానాపురం అప్పారావు పట్నాయక్
6. ప్రాయశ్చితం (1945) - మానాపురం అప్పారావు పట్నాయక్
7. భార్య ఎందుకు? (1945) - మానాపురం అప్పారావుపట్నాయక్
8. శ్రీమద్ భగవద్గీతా పరిచయం (1997) - బాలగంగాధర్ పట్నాయక్ దీపశిఖ, ఒరిస్సా



# సమాజ వార్తవాహిని

## రాజకీయ రంగంలో శిష్టకరణాలు

1. మచిలీపట్నంలో యువ కెరటాలు కార్యక్రమంలో పాల్గొన్న మంత్రివర్యులు శ్రీ కొల్లు. రవీంద్ర మరియు శ్రీ అక్కు మహంతి రాజా.



2. విశాఖపట్నానికి చెందిన మన శిష్టకరణం రాజకీయనాయకురాలు, బిజెపి పార్టీ సీనియర్ నాయకురాలు, బిజెపి పార్టీ కేడర్ అందరిచే ఎంతో ఆప్యాయతతో అక్క అని పిలిపించుకునే వ్యక్తి, శిష్టకరణ సంఘాలలో కూడా పేరుపొందిన మహిళా నాయకురాలు అయిన శ్రీమతి కూరాడ పావని గారు 1981 వ సంవత్సరంనుండి భారతీయ జనతా పార్టీలో క్రియాశీలకమైన వ్యక్తిగా ఉండి సేవ చేస్తున్నారు. ఆమె సేవలను గుర్తించి ఆమెకిచ్చిన నామినేటెడ్ పదవులు కూడా బాధ్యతాయుతంగా ఇదివరలో నిర్వహించారు. సెన్సార్ బోర్డు సభ్యురాలిగా పనిచేశారు. ఇప్పుడు కూడా పార్టీలో తన సీనియారిటీని గుర్తించి ఎటువంటి నామినేటెడ్ పదవి కట్టబెట్టినా దానికి వన్నెతెచ్చే విధంగా బాధ్యతతో పనిచేయడానికి ఆమె సిద్ధం.



6-1-2025 నాడు గౌరవ రాష్ట్రమంత్రివర్యులు శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడుగారిని మర్యాదపూర్వకంగా కలిసి తనను శిష్టకరణం వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ పదవికి సిఫార్సు చేయవలసినదిగా వినతిపత్రాన్ని అందించారు.

3. భీమిలి నియోజకవర్గం ఆనందపురం మండలంలో గుడిలోవ గ్రామం విజ్ఞాన్ విహార్ లో డాక్టర్ హెడ్గేవార్ ఆరోగ్య కేంద్రాన్ని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి వై. సత్య కుమార్ యాదవ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, బిజెపి ఆనందపురం మండలం బిజెపి నాయకులు విశాఖ జిల్లా కిసాన్ మోర్చ అధ్యక్షులు పి.వి.వి. ప్రసాదరావు పట్నాయక్.



4. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు శ్రీ నందమూరి తారక రామారావు గారి వర్ధంతి సందర్భంగా 76 వ వార్డు కార్పొరేటరు శ్రీ గంధం శ్రీనువాసరావు గారు మరియు కార్యదర్శి సుదర్శన్ గారు బలివాడ సత్యారావు బాసంగి తిరుపతిరావు గారు తదితరులు పాల్గొన్నారు.






5. తండ్రిలానే నిత్యం ప్రజల్లో ఉంటూ, మంచి మనసున్న వ్యక్తిగా, ఉత్తరాంధ్రలో ఎంతో మంది అభిమానులు ఆరాధ్య నాయకుడిగా, ప్రజానేతగా ముందుకు సాగుతున్న శ్రీ గుడివాడ అమర్నాథ్ గారికి జన్మదిన శుభాకాంక్షలు.

*- డబ్బీరు ప్రశాంతి పట్నాయక్ (M.A)*
*ఆంధ్ర రాష్ట్ర శిష్ట కరణ సంఘం మహిళా అధ్యక్షురాలు,*
*1విశాఖ జిల్లా మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి,*
*వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ*

2



6. బిజెపి విశాఖ పార్లమెంటు నూతన అధ్యక్షుడు నియమితులైన పర్శు రామరాజు గారు కి అభినందనలు తెలిపిన శ్రీమతి కూరాడ పావని.



7. శ్రీ నారా లోకేష్ జన్మదినం సందర్భంగా పలువురు శిష్టకరణములు ఆయనకు ప్రత్యేక కార్డులతో శుభాకాంక్షలు తెలిపారు.

# సమాజ వార్తవాహిని

## గణతంత్ర దినోత్సవ వేడుకల్లో శిష్టకరణాలు




26 .1.25 రిపబ్లిక్ డే దినోత్సవ సందర్భంగా వివిధ ప్రభుత్వ శాఖల్లో పని చేసిన మన శిష్టకరణ బంధువులకు ఉత్తమ ఉద్యోగి, ఉద్యోగినిగా ప్రశంసా పత్రములు విజయనగరం కలెక్టర్ గారు మరియు పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ గారు చేతుల మీదుగా ఈ క్రింది వారు తీసుకున్నందుకు వారికి తరపున శుభాకాంక్షలు అభినందనలు మాకు తెలిసినంతవరకు ఈ దిగువ నుదహరించిన వారికి అభినందనలు లియవరుస్తున్నాము. ఇంకా ఎవరైనా మన బంధువులు ప్రశంసా పత్రములు తీసుకున్నచో వారికి కూడా మా అభినందనలు

1. శ్రీ ఇప్పలవలస సురేష్, E. O. PRD&RD చీపురుపల్లి
2. శ్రీమతి బగ్గాం వనిత, జూనియర్ అసిస్టెంట్, జిల్లా పరిషత్ విజయనగరం
3. శ్రీ రావివల్లి నాగ శేఖర్, జూనియర్ అసిస్టెంట్, మండల ప్రజా పరిషత్ పూసపాటిరేగ
4 శ్రీమతి అల్లువాడ శైలజ, టైపిస్ట్, మండల ప్రజా పరిషత్, మెంటాడ
5. శ్రీ పాలవలస శివాజీ, పరిపాలన అధికారి, మండల ప్రజా పరిషత్, దత్తిరాజేరు
6. శ్రీ పి.వి.జె పాత్రో, పాచిపెంట, పార్వతీపురం, మన్యం జిల్లా
7. శ్రీ పురిటి మహేంద్ర కుమార్ గిరిజన కార్పొరేషన్ పార్వతీపురం మన్యం జిల్లా

కంటి మహంతి మురహరి సంజీవరావు




8. పార్వతీపురం మన్యం జిల్లా లో ఉత్తమ ఉద్యోగి అవార్డ్ అందుకున్న శ్రీ పట్నాయకుని సతీష్

9. విజయనగరం జిల్లా కలక్టర్ చేతుల మీదుగా ఉత్తమ ఉద్యోగి అవార్డ్ అందుకున్న శ్రీ పోలాకి తిరుమలరావు







10. సైనిక్ స్కూల్, హైదరాబాద్ లో గ్రూప్ కెప్టెన్ గ రిపబ్లిక్ డే పెరేడ్ లో పాల్గొన్న చి. డబ్బీరు వెంకట నవదీప్ సాయి పట్నాయక్ ..ఈ విద్యార్థి అఖిల భారత శిష్టకరణ సంఘ ప్రెసిడెంట్ శ్రీ డబ్బీరు వెంకట కృష్ణారావు మనుమడు . వీరికి అభినందనలు




11. ఛత్తీస్‌గఢ్‌లోని బిలాస్‌పూర్‌లోని ఆంధ్ర సమాజ్ ఇంగ్లీష్ & హిందీ మీడియం హయ్యర్ సెకండరీ స్కూల్‌లో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో శ్రీమతి పక్కి కృష్ణ వేణి పట్నాయక్ పాల్గొన్నారు.

12. శ్రీ డబ్బిరు శ్రీనివాస్ వాజ్‌పేయ్ పట్నాయక్, శ్రీ చైతన్య జూనియర్ కళాశాల, కొమ్మాడి బ్రాంచ్, విశాఖపట్నం ప్రిన్సిపాల్‌గా ఉంటూ, జనవరి 26న - గణతంత్ర దినోత్సవం సందర్భంగా కళాశాల ఆవరణలో కళాశాలలో జెండాను ఆవిష్కరించే అవకాశం లభించింది.







13. జెండా ఎగురవేసిన శ్రీ పి. రామ్ మోహన్ రావు

ఛత్తీస్‌గఢ్‌లోని రాయ్‌పూర్‌లోని గుధియారిలోని అతని సొసైటీ ప్రాంగణంలో.

14. తిలక్ భారతి స్కూల్ రాయ్‌పూర్‌లో శ్రీమతి ఆర్తీ పట్నాయక్ నేతృత్వంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు.




*- సంకలనం - జన్నుమహంతి వెంకట చంద్రబాబు*

# కీర్తి కిరీటాలు

## చి. ఐతిహ్య అద్భుత నృత్య ప్రదర్శన

పాలకొండకు చెందిన చిన్నారి చిరంజీవి కొండ దాడి ఐతిహ్య, షిరిడి లో జరిగిన ఉత్సవాలలో కూచిపూడి నృత్యంతో ఆహుతులను మంత్రముగ్ధులను చేసింది. అంతేకాకుండా శాస్త్రీయ సంగీతంలో కూడా ప్రదర్శన చేసి అందరి ఆదరణ పొందింది. ఈ సందర్భంగా షిరిడి సంస్థానం బోర్డు సభ్యులు చి. ఐతిహ్య తల్లిదండ్రులు శ్రీ కొండ దాడి రాజేష్, శ్రీమతి అనురాధ ను అభినందించారు.



## తెలంగాణ అండర్ 17 స్కూల్ జట్టుకు ఎంపిక

చి. తుషార్ తెలంగాణ అండర్ 17 స్కూల్ జట్టుకు ఎంపికయ్యాడు. ఆయన భారతీయ విద్యాభవన్ సైనికపురి విద్యార్థి. ఆయన శ్రీ నాగమంత్రి అనంత్ గారు మరియు శ్రీమతి కవిత గారి కుమారుడు.



## ఎక్స్‌పో 2025లో లో ఉత్తమ ప్రదర్శనకు అవార్డు

కాన్ఫెడరేషన్ ఆఫ్ రియల్ ఎస్టేట్ డెవలపర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (CREDAI) 7-1-2025న విజయనగరం టౌన్‌లో నిర్వహించిన ఎక్స్‌పో 2025లో బెస్ట్ ప్రెజెంటేషన్‌గా అవార్డు అందుకున్నందుకు బొబ్బిలికి చెందిన శిష్టకరణం పారిశ్రామికవేత్త, BVR పైప్స్ ప్రొప్రైటర్, శ్రీ బలగా వెంకటరావు గారు.



## మానాపురం కు అభినయ రంగస్థల పురస్కారం

గత 18 సంవత్సరాలుగా గుంటూరు జిల్లా పొనుగుపాడులో జరుగుతున్న 19వ తెలుగురాష్ట్రాల ఆహ్వాన నాటిక పోటీలు "అభినయ నాటక పరిషత్ - 2025" లో అభినయ నాటక పరిషత్ ప్రధాన సలహాదారులు నరసరావుపేట శాసన సభ్యులు డా. చదలవాడ అరవింద బాబు గారి చేతులమీదుగా నటులు, నిర్వాహకులు, న్యాయనిర్ణేత మానాపురం సత్యనారాయణ గారికి ప్రతిష్ఠాత్మక అభినయ రంగస్థల పురస్కారం ప్రదానం చేయడం జరిగింది.





## ఉత్తమ హాస్య నటుడిగా బాసంగి ఎంపిక

ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ టాలెంట్ అవార్డ్స్ - 2025కి ఎంపికైన నటుడు శ్రీ బాసంగి సురేష్. 'పాపారావు ప్రేమకథ'లో హాస్య పాత్రకు గాను ఆయనకు అవార్డు వచ్చింది.

హైదరాబాద్‌లోని పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీలోని ఎన్టీఆర్ ఆడిటోరియంలో మెగా ఈవెంట్‌కు ఆహ్వానం అందింది. అతనికి లేఖ అభినందనలు





## ఈనాడు లో శ్రీ శ్రీనివాస్ వ్యాసం

హైదరాబాద్ వాస్తవ్యులు, ప్రముఖ తెలుగు దినపత్రిక ఈనాడు లో సీనియర్ జర్నలిస్టు, ప్రతిరోజూ మెయిన్ ఎడిషన్ లో చక్కని వ్యాసాలు, వార్తావ్యాఖ్యలు రాసి అందరిమన్ననలు పొందుతున్న మన శిష్టకరణం ప్రముఖ జర్నలిస్టు శ్రీ మునగవలస శ్రీనివాస్ పట్నాయక్ (కీ. శే. మునగవలస భాస్కరరావు ఆఫ్ వైజాగు గారి అబ్బాయి) చక్కని వ్యాసం 8-1-2025 నాటి ఈనాడు దినపత్రికలో ప్రచురింపబడింది. ఆ ఆర్టికల్ మీకోసం పెట్టడం జరిగింది.


కల నెరవేరుతున్న వేళ...

## శ్రీ గౌరిప్రసాద్ గారి "లీడింగ్ ఇన్ ద ఏజ్ ఆఫ్ జెన్ ఏఐ" ప్రచురణ

మన కెరీర్ హెల్ప్ శిష్టకరణం వాట్సాప్ గ్రూపు వ్యవస్థాపక అడ్మిన్ అయిన శ్రీ మార్కొండపట్నాయకుని గౌరిప్రసాద్ గారు 'లీడింగ్ ఇన్ ద ఏజ్ ఆఫ్ జెన్ ఏఐ' అనే ఇంగ్లీషు పుస్తకం రాసి ప్రచురించారు. అమెజాన్ పోర్టల్ లో దొరికే ఈ పుస్తకం ప్రతీ యువతీయువకుడు తప్పకచదవవలసిన పుస్తకం. వీరికి అభినందనలు



# కీర్తి కిరీటాలు

## మెంటల్ ఆప్టిట్యూడ్ ఒలింపియాడ్ చివరి దశకు అర్హత




చి. రుద్రాంశ్ LogIQids & Tech-fest, IIT బాంబే వారు నిర్వహించే మెంటల్ ఆప్టిట్యూడ్ ఒలింపియాడ్ చివరి దశకు అర్హత సాధించాడు.

ఈ విషయం లేఖకు తెలియపరుస్తూ, తను LogIQids యాప్‌లో బ్రెయిన్ ట్రైనింగ్ సవాళ్లు, గేమ్‌లు & పజిల్స్‌ని క్రమం తప్పకుండా ప్రాక్టీస్ చేస్తుంటాను అని చెప్పాడు. తన లింక్‌ని ఉపయోగించి ఎవరైనా భారతదేశం యొక్క #1 బ్రెయిన్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌లో ఉచితంగా చేరవచ్చు అన్నాడు:https://app.logiqids.com/uwUiebspp77JTwu5A

## జాతీయ అర్థమెటిక్ ఛాంపియన్‌షిప్ 2024లో త్యుత్తమ ప్రదర్శన

చి. రుద్రాంశ్ డబ్బీరు 2024 నేషనల్ అరిథ్మెటిక్ ఛాంపియన్‌షిప్‌లో అత్యుత్తమ ప్రదర్శన కలిగిన వారిలో ఒకరుగా సర్టిఫికేట్ ఆఫ్ అప్రిషియేషన్ సాధించారు. రుద్రాంశ్ మహారాష్ట్ర, పుణేలోని సి. పి. గోయెంకా ఇంటర్నేషనల్ స్కూల్‌లో 4వ తరగతిలో చదువుతున్నారు. చి. రుద్రాంశ్ శ్రీమతి స్వాతి, శ్రీ డబ్బీరు శశిధర్ రావు కుమారుడు. శ్రీ డిఎంఎం రావు మనవడు.




## భజరంగ్ వాహిని దళ్ రాష్ట్ర అధ్యక్షునిగా శ్రీ సాయి గౌతమ్

శ్రీకాకుళం పట్టణానికి చెందిన శ్రీ బలివాడ సాయి గౌతమ్ (s/o బలివాడ దుర్గా వెంకట సూర్య ప్రసాద రావు), ఆంధ్రప్రదేశ్‌లోని భజరంగ్ వాహిని దళ్ జాతీయ ప్రధాన కార్యదర్శి జనరల్ 25-12-2024 నాటి లేఖ ప్రకారం, రాష్ట్ర అధ్యక్షునిగా మితులైనందుకు అభినందనలు.




## బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా వైస్ ఛైర్మన్ గా బి ఎస్ కె పట్నాయక్

8-1-2025 నాడు విజయవాడ నగరంలో జరిగిన ఒక కార్యక్రమంలో బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (ఆలిండియా అసోసియేషన్ ఆఫ్ ఇంజనీరింగ్ కన్ స్ట్రక్షన్ కాంట్రాక్టర్స్ అండ్ బిల్డర్స్), అమరావతి కేపిటల్ సెంటర్ (ఏపి) వారి నూతనంగా ఎన్నికయిన కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు చేపట్టింది. నూతనంగా ఎన్నికయిన కార్యవర్గంలో విజయవాడకు చెందిన మన శిష్టకరణ ప్రముఖులు శ్రీ బలివాడ శివకుమార్ పట్నాయక్ గారు వైస్ ఛైర్మన్ (అడ్మిన్) గా పదవిచేపట్టడం గర్వకారణం.




## 6వ ప్రపంచ తెలుగు రచయితల సదస్సు లో శిష్టకరణాలు

6 వ తెలుగు రచయితల ప్రపంచ మహాసభ లు విజయవాడ లో 28-12-2024, 29-12-2024 జరిగాయి. కార్యక్రమంలో పాల్గొన్న మన శిష్టకరణాల సంగ్రహావలోకనాలు:

1) శ్రీ సదాశివుని లక్ష్మణరావు కవితాపఠనం

2) శ్రీ కుప్పిలి వెంకట రాజారావు కు కి సత్కారం

3) శ్రీ బెహరా ఉమామహేశ్వరరావు కి సత్కారం

4) కీ. శే. బలివాడ కాంత రావు, కీ. శే. గణేష్ పాత్రో పోస్టర్ ఫోటోలతో శ్రీ బెహరా ఉమామహేశ్వర్ రావు



## అమెజాన్‌లో 'కోచింగ్ ఫర్ లైఫ్ వెల్-లివ్డ్' మోటివేషనల్ బుక్




'ఢిల్లీ వాస్తవ్యులు మన శిష్టకరణం రచయిత శ్రీ దశమంతరావు సుధీర్ రచించిన చక్కని ఇంగ్లీషు పుస్తకం ప్రతి యువతీయువకుడూ చదవవలసిన పుస్తకం 'కోచింగ్ ఫర్ ఎ లైఫ్ వెల్ లివ్డ్. 6-1-2025 నుండి అమెజాన్ లో ఈ లింకులో దొరుకుతోంది: https://amzn.in/d/cQp19W3 "కోచింగ్ ఫర్ ఎ లైఫ్ వెల్ లివ్డ్" అనేది సమతుల్యతతో, సంతృప్తికరంగా మరియు మీ నిజస్వభావంతో జీవితాన్ని నిర్మించడానికి మీ గైడ్. డిమాండ్లు మరియు అంచనాలతో నిండిన ఈ ప్రపంచంలో, ఈ పుస్తకం జీవితంలోని మూల స్తంభాలను - అనుభవాలు, అనుబంధాలు, జీవన పాఠాలు మరియు భావోద్వేగాలను - బలోపేతం చేయడంలో మీకు సహాయపడటానికి ఆచరణాత్మక దశలు మరియు వాస్తవ కథనాలను అందిస్తుంది. దీనితో మీ విలువలతో అనుసంధానించబడి, సమలేఖనంగా భావించే జీవితాన్ని మీరు నిర్మించుకోవచ్చు.మీరు జీవన గమనాన్ని శోధిస్తున్న విద్యార్థి అయినా, వృత్తిపరమైన మార్పులను ఎదుర్కొంటున్న నిపుణులు అయినా, లేదా పరమార్థం, ప్రశాంతత శోధిస్తున్న వ్యక్తి అయినా, మీ మార్గనిర్దేశానికే ఇక్కడ ఈ పుస్తకం. సాపేక్షమైన ఉదాహరణలు, సాధారణ వ్యాయామాలు మరియు కార్యాచరణ వ్యూహాలతో, ఇది జీవితంలోని హెచ్చు తగ్గులను నిర్వహించడంలో, నమ్మకంగా నిర్ణయాలు తీసుకోవడంలో మరియు లోతైన, మరింత అర్థవంతమైన కనెక్షన్‌లను నిర్మించడంలో మీకు మద్దతునిస్తుంది. "కోచింగ్ ఫర్ ఎ లైఫ్ వెల్-లివ్డ్" జీవితం సాగాల్సినదని మాత్రమే కాదు ఎదుగుతూ సాగాల్సినదని మీకు గుర్తు చేయడానికే ఇక్కడ ఈ పుస్తకం. అది సాధించడానికి ఈ పుస్తకం, మీరు స్పష్టత, విశ్వాసం మరియు లక్ష్యంతో ముందుకు సాగడానికి సాధనాలను అందిస్తూ, మీదైన మీ జీవితాన్ని నిర్మించుకోవడంలో మీకు సహాయపడుతుంది.

# కీర్తి కిరీటాలు

## డాక్టర్ శ్రీదేవి కు జాతీయ అవార్డు

డిసెంబర్ 2024, 17 నుంచి 19వ తేదీ మధ్య హైదరాబాద్‌లో జరిగిన నేషనల్ కాంగ్రెస్ ఆఫ్ వెటర్నరీ పారాసైటాలజీ ఆఫ్ ఇండియాలో జూనోటిక్ ప్రాముఖ్యత కలిగిన పరాన్నజీవి వ్యాధులపై పరిశోధనలో చేసిన కృషికి గానూ విజయవాడకు చెందిన డాక్టర్ శ్రీదేవి, w/o డాక్టర్ క్రొవ్విడి సుధాకర్‌కు ఎన్. పారిజా ఒరేషన్ జాతీయ అవార్డు లభించింది.




## శ్వేతా పట్నాయక్‌కు కాన్‌స్టెల్ గ్రూప్ ప్రశంస

వైజాగ్ (దువ్వాడ)లోని కాన్‌స్టెల్ గ్రూప్‌లో, వారి బ్లూ కాలర్ వర్క్‌ఫోర్స్‌లో ముఖ్యమైన విలువలు మరియు ప్రధాన సామర్థ్యాలను పెంపొందించడానికి వాల్యూస్ ఫస్ట్ పేరుతో శిక్షణా సెషన్ నిర్వహించబడింది. ఈ సెషన్‌కు వారి గౌరవనీయమైన ట్రైనర్, "కాన్‌స్టెల్ స్టార్" అని వారు పిలిచే శ్రీమతి శ్వేతా పట్నాయక్ నాయకత్వం వహించారు, దీనిని మా పిలుస్తారు. ఆమె అత్యుత్తమ శిక్షణా నైపుణ్యాలు మరియు అంకితభావం ఆమెకు గ్రాడ్యుయేషన్ వేడుకలో సమర్పించబడిన ధృవీకరణ పత్రాన్ని సంపాదించింది.




## మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ చే శ్రీ ఆనందకు సత్కారం

శిష్ట కరణ సేవాసమితి, రాజమండ్రి సీనియర్ సభ్యులు మరియు సంఘ సలహా మండలి సభ్యులు శ్రీ డబ్బీరు ఆనంద గారిని గోదావరి మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్, రాజమహేంద్రవరం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. జిత్ మోహన్ మిత్ర కళావేదికలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సభ్యులు పాల్గొని డబ్బీరు ఆనంద గారికి శుభాభినందనలు తెలియజేశారు.

ఈ కార్యక్రమాన్ని సంఘ సీనియర్ సభ్యులు శ్రీ పీవీఎస్ కృష్ణారావు గారి నాయకత్వంలో నిర్వహించగా, దశమంతరావు సత్యనారాయణ (నాని) గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.



వాణిజ్య ప్రకటన

## శ్రీ చైతన్య స్కూల్లో అడ్మిషన్లు

వసంతపంచమి (02/02/2025) మరియు రథసప్తమి (04/02/2025) నాడు శ్రీ చైతన్య పాఠశాలలు నర్సరీ నుండి 9వ తరగతి వరకు 2025-26 సంవత్సరానికి అడ్మిషన్ల డ్రైవ్‌ను ప్రారంభించాయి.
ఆసక్తి గల అభ్యర్థులు శ్రీమతి. మార్కొండ పట్నాయికుని అనురాధ 8639212927 వద్ద సంప్రదించండి






# సంపాదకీయం

## శిష్టకరణ కుల గణన- అవశ్యకత

సమస్త శిష్టకరణ కుల బంధువులకు "లేఖ" హృదయపూర్వక నమస్సుమాంజలి.

నూతన ఆంగ్ల సంవత్సరంలో మన వారు సంక్రాంతి అంగరంగ వైభవంగా జరుపుకున్న వైనం మనము చూడవచ్చు. పలువురికి, ఉద్యోగస్తులకు ప్రశంస పత్రాలు అవార్డు కూడా వచ్చాయి. మాకు వచ్చిన సమాచారం వరకు మేము ప్రత్యేక కాలమ్ లో లేఖ లో ప్రచురించాం.

ఇంకెవరైనా మిస్ అయితే దయచేసి ఇవ్వగలరని ప్రార్థన.

ఒకప్పుడు మన మేధాశక్తి తోటి మనకి కండబలం, అర్ధబలం లేకపోయినా మనం ఎన్నో పదవులను చేపట్టాము. రాజకీయంగా సామాజికంగా శాసనం చేసే స్థాయిలో ఇక ఊరి లో ఉండేవాళ్ళం. కానీ ఈరోజు మనకి అంగబలం మరియు అర్థబలం లేకపోవడం వలన ఎక్కడో మరుగు పడిపోయినా కులం కింద ఈనాటి పరిస్థితి. మేధాశక్తి అరకొర ఉద్యోగాల తో రాజకీయాలను శాసించ చలేకపోతున్నాము. అప్పటికి వివిధ పార్టీల్లో కొంతమంది శిష్టకరణాలు రెగ్యులర్గా మనకి వివిధ కార్యక్రమాల్లో మన వారు కనిపిస్తున్నారు. ఇప్పటివరకు మనకి ఏపీలో కార్పొరేషన్ ఇవ్వలేదంటే మన సంఖ్యాబలం ప్రామాణికం గా లేకపోవడమువలా కావచ్చు. మనము ఎంత మంది ఉన్నామని మనమే నిరూపించలేకపోతున్నం. మనం చూపించలేక పోతున్నాము. అదే ఎంతో కొంత సంఖ్యఎంతమంది శిష్టకరణాలు ఏపీలో తెలంగాణలో, దేశంలో ఉన్నారు అన్న లెక్కలు ఉంటే అవి అఫిషియల్ గా గుర్తింపు పొందితే కార్పొరేషన్ ఇప్పటివరకు మనకు రాకుండా ఉండేదా. తెలంగాణలో అయినా ఆంధ్రాలో అయినా ఇదే పరిస్థితి. ఇంకా మనం రాజకీయాలను సామాజికంగా శాసించే పరిస్థితి ఎప్పుడు చేరుకుంటాము. అందుకని కుల గణన తప్పని పరిస్థితిలో మనకు తప్పదు. దీనికి నాయకులు ఏదో ఒక కార్యాచరణ ప్రణాళిక రచించి కులగణన చేపట్టాలి. ఐక్యవేదిక లేఖ ఈ బృహత్తర కార్యక్రమంలో పాల్గొనడానికి సిద్ధంగా ఉన్నది. మనకి ఏటువంటి సాంకేతిక టెక్నికల్ సహాయం చేయడానికి ఐక్యవేదిక టీమ్ మెంబర్స్ తయారుగా ఉన్నారు. అన్ని వర్గాల నాయకులు సమాలోచించి ఒక నిర్ణయం తీసుకుంటే మనం కులగణన చేపట్టవచ్చు. అది అఫీషియల్ గా ప్రభుత్వ ఆమోదం పొందేటట్లు చూసుకోవాలి. మరిన్ని కారణాలు ఉండొచ్చు గాని మన సంఖ్యాబలం మనం నిరూపించకపోకపోవడం అనేది ముఖ్య కారణం అని కార్పొరేషన్ లేటవ్వడానికి మేము భావిస్తున్నా ము.

శాఖాపరమైన బేధాలు కల ఇతర కరణ వర్గాల ను కూడా కలుపుకుపోతే ఎలా ఉంటుంటుందని ఆలోచించాల్సిన విషయం. వ్యక్తిగతంగా సంబంధం లు కలుపుకోకపోయిన సమాజం లో కరణ బలం నిరూపించుకోవచ్చు.

ప్రస్తుతం పార్లమెంట్ సమావేశాలు మొదలు అయ్యాయి. ఒక ఓబీసీ కార్యాచరణ కమిటీ ఉంటే లేకపోతే ఏర్పాటు చేసి అందరూ కలిసి ఓబీసీ కొరకు ధర్నా మొదలైన కార్యక్రమాలు మొదలు చేస్తే...ఉపయోగం ఉండవచ్చు. దీనికి అవసరమైన నిధి సేకరణ కూడా చేయవలసి వస్తుంది. అలాగే ఏ దారి అయినా ఒక్క అడుగు తో మొదలువవుతుంది...అలాగే జాబ్ మేళా లా కొంతమంది శిష్టకరణ ఔత్సాహికులు ముందుకు వచ్చి ఏర్పాటు చేసిన ఉద్యోగ విజయం ఫిబ్రవరి ఏడవ తారీకు న వైజాగ్ లో పెట్టారు. అత్యధిక ఉద్యోగార్థులు విచ్చేసి కార్యక్రమం విజయవంతం అవుతుందని ఆశిద్దాం.

మనముందు ఎన్నో ప్రశ్నలు, ఎంతో దూరం వెళ్లాలి. కానీ ప్రయాణం కొనసాగిస్తుంటేనే గమ్యం చేరుతాము. అలాగే శిష్టకరణ అభ్యున్నతి సాధ్యమవుతుందని ఆశిద్దాం.

**"సర్వ శిష్టకరణ బంధు సుఖినోభవంతు"**

*- జె వి చంద్రబాబు*

# ముఖాముఖీ

## బోధన నా అభిరుచి

***ఆయన మాటల్లో చెప్పాలంటే చదువు అంటే కేవలం జ్ఞానాన్ని సంపాదించి ఉద్యోగం సంపాదించడానికి మాత్రమే కాదు. గొప్ప వ్యక్తులు నిరాడంబరమైన ప్రారంభాన్ని కలిగి ఉంటారు. కానీ సమాజంతో ముడిపడి ఉన్న వారి అభ్యాస ప్రక్రియ మరియు తోటి వారుల పట్ల సానుభూతి, వారిని నాయకుడిగా లేదా టర్న్ టేబుల్గా మారుస్తుంది. "ఒకసారి మీరు నేర్చుకోవడం ఆపివేస్తే, మీరు చనిపోవడం ప్రారంభిస్తారు" అని కోట్ చెప్పినట్లుగా, అతను తన విద్యార్థులకు సరిగ్గా చెప్పేది ఇదే. మరియు నేడు, అతను విద్యావేత్తలలో నాయకుడు. అతను లేఖ వాణిజ్యరత్న అవార్డు గ్రహీత-2024. విశాఖపట్నానికి చెందిన డాక్టర్ మండువకురిటి ఉమాధర్ పట్నాయక్ గురించి లేఖ చెబుతోంది. అతనితో మాట్లాడి నేర్చుకుందాం.***

***దయచేసి మీ విద్య గురించి మాతో పంచుకోండి.***

నాకు గణితం అధ్యయనం అంటే మక్కువ. నేను M.Sc చేశాను. ఆంధ్ర విశ్వవిద్యాలయంలో గణితం మరియు Ph.D. యూనివర్సిటీ ఆఫ్ టోలెడో, USAలో. ప్రపంచమే గ్లోబల్ విలేజ్‌గా లేని ఆ రోజుల్లో విదేశాల్లో చదువుకోవడమంటే ఎంతో ఉత్సాహం. అమెరికా వెళ్లేందుకు చాలా మంది నాకు సహాయం చేశారు. నా ప్రొఫెసర్లలో ఒకరైన ప్రొఫెసర్ సీతారామచంద్రరావు నన్ను అమెరికాకు తీసుకెళ్లడంలో కీలకపాత్ర పోషించారు. మా అంకుల్స్ లో ఒకరైన కంటిమొహంతి కృష్ణ వెంటనే నాకు ఆర్థిక సహాయం చేశారు. కేవలం ఒక లేఖకే అతను నాకు దుబాయ్ నుండి డబ్బు పంపాడు. నా కెరీర్ మొత్తంలో నేను అండర్ గ్రాడ్యుయేట్ నుండి గ్రాడ్యుయేట్ స్థాయిల వరకు వివిధ స్థాయిలలోని విద్యార్థులకు గణితాన్ని బోధిస్తున్నాను, గణితంలో విస్తృతమైన విషయాలపై ఉపన్యాసాలు ఇచ్చాను మరియు విద్యార్థులకు మరియు ఉపాధ్యాయులకు వర్క్‌షాప్‌లు, శిక్షణా శిబిరాలు నిర్వహించాను.

***ఈరోజు ఆసెంట్ జూనియర్ కాలేజీలు విశాఖపట్నంలో అగ్రస్థానంలో ఉన్నాయి. మీకు ఎలా అనిపిస్తుంది?***

గ్రేట్. నేను గణితాన్ని బోధించడాన్ని ఇష్టపడతాను మరియు బోధన పట్ల అభిరుచిని పెంపొందించడానికి నా ఉపాధ్యాయుల నుండి నాకు ప్రేరణ ఉంది. నేను మరో నలుగురు భావసారూప్యత గల సహచరులతో కలిసి అసెంట్ జూనియర్ కాలేజీని ప్రారంభించాను. బోధన పట్ల మా అభిరుచి మరియు నేర్చుకునే స్వేచ్ఛ ఫలితంగా 17 సంవత్సరాలలో 6 కేంద్రాలు అభివృద్ధి చెందాయి. BITSATలో మా కళాశాల ఆల్-ఇండియా 1వ ర్యాంక్ సాధించినపుడు మేము వెలుగులోకి వచ్చాము మరియు అప్పటి నుండి అగ్రస్థానంలో కొనసాగుతున్నాము. ఈ రికార్డును నేటి వరకు ఏ సంస్థ బ్రేక్ చేయలేదు.

మేము ప్రతి సంవత్సరం 1000 మంది విద్యార్థులను చేర్చుకుంటాము మరియు వారిలో 50 మంది IIT ర్యాంక్‌లను పొందుతారు, మాతో నమోదు చేసుకున్న విద్యార్థులలో దాదాపు మూడింట ఒక వంతు మంది NITలు మరియు 100 మెడికల్ సీట్లలో చేరతారు. మేము బ్యాక్ బెంచర్లపై కూడా సమానంగా దృష్టి పెడతాము. విద్యార్థుల్లో భయాన్ని పోగొట్టే కాన్సెప్ట్‌లను నేర్చుకోవడంలో ఆసక్తిని కలిగిస్తాము. మా అభ్యాస పద్ధతులు ఒత్తిడి మరియు అదనపు అధ్యయన సమయాలను కలిగి ఉండవు.

***ఈ వృత్తికి మీ ప్రేరేపకులు ఎవరు?***

నా కెరీర్‌లో గొప్ప గురువులను కలిగి ఉండే అదృష్టం కలిగింది. మా మేనమామ, అలాగే పాఠశాలలో నా గణిత ఉపాధ్యాయుడు శ్రీ శేఖరమంత్రి సన్యాసిరావు మొదటి ప్రభావం. M.R. కళాశాల ప్రొఫెసర్ మంగిపూడి పెరిశాస్త్రి, ఆంధ్రా యూనివర్సిటీకి చెందిన ప్రొఫెసర్ P.V. కృష్ణయ్య, యూనివర్సిటీ ఆఫ్ టోలెడో ప్రొఫెసర్ మార్టిన్ కుమ్మర్ నా చదువుపై ప్రభావం చూపారు.



***మన యువ తరానికి మీరిచ్చే సలహా ఏమిటి?***

చిన్నపిల్లలు ఉన్నత లక్ష్యాలను సాధించాలని, ఉన్నతంగా కలలు కనాలని మరియు ఆ కలల సాధనకు కృషి చేయాలని నేను కోరుతున్నాను. అన్నీ సాధ్యమే. కేవలం జ్ఞానాన్ని సంపాదించడం లేదా ఉద్యోగం సంపాదించడం కోసం మాత్రమే కాకుండా, మేధో, సామాజిక మరియు భావోద్వేగ వృద్ధికి మూలంగా విద్యను తీసుకోవాలని నేను చిన్నపిల్లలను కోరుతున్నాను. విద్య సామాజిక నైపుణ్యాలను పెంపొందిస్తుంది, విభిన్న దృక్కోణాలను అర్థం చేసుకుంటుంది మరియు అన్నింటికంటే మించి ఏదైనా సవాలును ఎదుర్కొనే విశ్వాసాన్ని మరియు ధైర్యాన్ని నింపుతుంది. నేను, ఆరోహణ వద్ద, సబ్జెక్ట్ యొక్క అందం మరియు శక్తి గురించి విద్యార్థులను ఉత్తేజపరుస్తాను. మనం జీవిస్తున్న భౌతిక ప్రపంచం గురించిన అనేక ప్రాథమిక మరియు లోతైన ఆలోచనలను వారిపై ఆకట్టుకోవాలని నేను కోరుకుంటున్నాను. ప్రకృతి యొక్క అంతర్గత పనితీరును తెలుసుకోవడం మరియు ప్రకృతితో మన రోజువారీ అనుభవాలను లోతుగా అర్థం చేసుకోవడంలో శాస్త్రీయ పద్ధతి యొక్క శక్తిని తెలుసుకోవడం వల్ల కలిగే ఆనందం మరియు ఉత్సాహాన్ని వారికి తెలియజేయడం నా లక్ష్యం.

| | |
|---|---|
| తండ్రి | : దివంగత మండువకురిటి సాంబశివరావు |
| తల్లి | : దివంగత సావిత్రి |
| భార్య | : హేమలత |
| కూతురు | : స్వాతి |
| స్వస్థలం | : పాలకొండ, A.P. |

***దయచేసి మీ CSR కార్యకలాపాల గురించి?***

మేము సామాజిక సేవా సంస్థ, Apex-FORMS, గణిత సేవల ఫోరమ్ ద్వారా CSR కార్యకలాపాలను చేస్తాము. మేము ప్రభుత్వ మరియు జిల్లా పరిషత్ పాఠశాలల విద్యార్థులకు మరియు ఉపాధ్యాయులకు మార్గదర్శకత్వం మరియు మద్దతును అందిస్తాము, పిల్లలకు వారి అర్హతకు బహుమతులు అందజేస్తాము.

***లేఖపై మీ వ్యాఖ్యలు దయచేసి.***

లేఖ టీమ్ అందరి ప్రశంసలకు అర్హమైనది. వారు ప్రొఫెషనల్ గా లేఖా అవార్డుల వేడుకను నిర్వహించారు. శిష్టకరణం సంఘం ప్రయోజనం కోసం వృత్తి నిపుణులు లేఖలో భాగం కావాలి.

***డాక్టర్ ఉమాధర్ పట్నాయక్, లేఖ యొక్క వాణిజ్య రత్న అవార్డును అందుకున్నప్పుడు, తనకు వ్యాపారం కాదు, బోధనను ఇష్టమని చెప్పడం ద్వారా చాలా ఆనందంతో దాని గురించి మిశ్రమ భావాలను వ్యక్తం చేశారు. అతను తన అసెంట్ కళాశాలలు, మేధావులను ఉత్పత్తి చేయడమే కాకుండా, వ్యాపారం ఉప-ఉత్పత్తి అయి ఉండవచ్చని కూడా అతను చెప్పారు. రోజూ లేఖలో రాయడానికి కూడా సుముఖత వ్యక్తం చేశారు. డాక్టర్ ఉమాధర్ పట్నాయక్ మరిన్ని మైలు రాళ్లను సాధించాలని ఈ లేఖ శుభాకాంక్షలు తెలియజేస్తుంది.***

***---- ఇంటర్వ్యూ చేసినవారు మంత్రి నరసింహారావు***

# ఆలంబన క్షేత్రం

## డా. అరికతోట కనకరాజు విరాళాలు



1) అరుణోదయ సేవా సంరక్ష, రాజాం కు విరాళం రూ. 6000/-. రాజాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 5 నుంచి 10వ తరగతి వరకు 48 మంది విద్యార్థులు చదువుతున్నారు. అతను ప్రతి సంవత్సరం పేద మరియు నిస్సహాయుల కోసం అనాథాశ్రమానికి సహాయం చేస్తారు.



2) అదేవిధంగా పేద, తల్లిదండ్రులు లేని పిల్లలను దత్తత తీసుకున్న అమ్మ ఫౌండేషన్ సీతంపేట విశాఖపట్నంకు రూ. 3000/- విరాళంగా అందించారు.

3) సంక్రాంతికి శ్రీకాకుళంలోని ద్వారకానగర్‌లోని ఖ్యాతి ఫౌండేషన్ వృద్ధాశ్రమంలోని 15 మంది పేదలకు, యాచకులకు కొత్త బట్టలు పంపిణీ చేశారు.




4) శ్రీకాకుళం కొన్నవీధి భీమేశ్వర ఆలయ ప్రాంగణంలోని ఆంజనేయ, సుబ్రహ్మణ్య ఆలయానికి జై గంటలు అందజేశారు.



5) సాధువులకు ఆహార ప్యాకెట్లను అందజేశారు.

6) సంక్రాంతికి శ్రీకాకుళంలోని వృద్ధాశ్రమం, కలెక్టర్ ఆఫీసు రోడ్డులో అన్నప్రసాదం సరఫరా చేసిన డా. కనకరాజు మరియు ఉమ.





## శిష్టకరణం లిఫ్టింగ్ హ్యాండ్స్ 14వ ఈవెంట్ విజయవంతం

5/1/25 నాడు విశాఖపట్నం జిల్లా పెందుర్తిలో నివాసం ఉంటున్న మన బంధువు బర్లి సుబ్బలక్ష్మి అనే గృహిణి, భర్త నుండి విడాకులు పొంది, తల్లిదండ్రులు మరణించడంతో, నా అనేవారు లేకపోవడంతో మరియు మానసిక వికలాంగుడైన కుమారుడితో నివసిస్తున్న ఈమె, శిష్టకరణం లిఫ్టింగ్ హ్యాండ్ అనే వాట్సప్ గ్రూపును సంప్రదించగా, తక్షణమే స్పందించి, ఆమెకు మెయింటెనెన్స్ కోసం మరియు ఆమె యొక్క కుమారుడికి వైద్యం కోసం మా గ్రూప్ లో ఉన్న ఆర్థికంగా స్పందించిన సభ్యుల సహకారంతో, ఆమెకు 34,502/- రూపాయలు, గ్రూప్ అడ్మిన్స్ మరియు సభ్యులు ఆమె ఇంటికి వెళ్ళి ఆర్థిక సహాయం చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో గ్రూప్ అడ్మిన్స్ అయిన సంజుక్త పట్నాయక్, పట్నాయకుని ప్రసాద్, త్యాడ ప్రసాద్ పట్నాయక్, మరియు సభ్యులు సర్వశ్రీ శ్రీనివాస్ పట్నాయక్, వాండ్రంగి తిరుమల రావు, జివిఆర్ మూర్తి, పొట్నూరి పార్థసారథి, బగ్గాం జోగారావు, మురళీకృష్ణ, బాసూరి శ్రీనివాసరావు గార్లు తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సభ్యులకు మరియు ఆర్థికంగా సహకరించిన సభ్యులకు గ్రూప్ అడ్మిన్స్ తరపునుంచి ధన్యవాదాలు తెలియజేశారు. ఇంతటితో 14 ఈవెంట్ ముగించడం జరిగింది.



## గిరిజనుల కు దుప్పట్ల పంపిణి

మదర్ తెరిసా సేవా సంఘం అండ్ బ్లడ్ డోనర్స్ క్లబ్ అధ్యక్షులు త్యాడ ప్రసాద్ పట్నాయక్ ఆధ్వర్యంలో, అనంతగిరి మండలం డముకు గ్రామంలో, మాజీ మంత్రి, గిరిజన కోఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ కిడారి శ్రావణ్, లోక్ సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బీసెట్టి బాబ్జీల చేతుల మీదుగా 100 దుప్పట్లు నిరుపేద గిరిజనులకు పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా, చైర్మన్ శ్రావణ్ మాట్లాడుతూ, నిరుపేద గిరిజనులకు ప్రత్యేకించి ఇంత దూరం వచ్చి, సేవలు అందించినందుకు మదర్ తెరిసా సేవా సంఘానికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ శ్రావణ్, బాబ్జి చేతుల మీదుగా త్యాడ ప్రసాద్ పట్నాయక్ ను ఘనంగా సన్మానించడం జరిగింది.



ఈ కార్యక్రమంలో మాతృభూమి సేవా సంఘం అధ్యక్షులు ఇప్పలవలస గోపి, ఎన్.వి.ఎన్ బ్లడ్ బ్యాంకు మేనేజర్ నాగేశ్వరావు, విజయనగరం జిల్లా గ్రామీణ వైద్యుల సంఘం అధ్యక్షులు కనకాచారి, డముకు గ్రామీణ వైద్యులు కరకవలస నగేష్, కస్వి హాస్పిటల్ మార్కెటింగ్ మేనేజర్ అభిషేక్, స్వాస్ సేవా సంఘం అధ్యక్షులు బూర్లె పైడినాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఆలంబన క్షేత్రం

## రక్తదాన శిబిరం

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు శ్రీ నందమూరి తారక రామారావు గారి వర్ధంతి సందర్భంగా గాజువాక పార్టీ ఆఫీసులో రక్తదాన శిబిరం వద్ద శ్రీ బలివాడ సత్యారావు, శ్రీ బాసంగి తిరుపతిరావు, శ్రీమతి స్వరూపరాణి తదితరులు పాల్గొన్నారు.



## పుట్టినరోజు సందర్భంగా

7-1-2025 నాడు శ్రీకాకుళంపట్టణంలోని అనురాగ నిలయం వృద్ధాశ్రమంలో చి. పోలుమహంతి వెంకట సాయి రాజేష్ పుట్టినరోజు సందర్భంగా అన్నదానాన్ని ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ పోలుమహంతి జగన్మోహనరావు, శ్రీమతి సాయిసుజాత, చి. పోలుమహంతి వెంకటసాయి మనోజ్, శ్రీమతి డి వసుమతి, శ్రీమతి బి కళ్యాణిగారు తదితరులు పాల్గొన్నారు. వీరికి అభినందనలు తెలియజేద్దాం



## ఏఎస్ ఫౌండేషన్ అన్న ప్రసాద వితరణ



ఏ.ఎస్. ఫౌండేషన్ తరపున డేగల గంగయ్య వర్ధంతి సందర్భంగా సతీమణి వరలక్ష్మి మరియు కుటుంబ సభ్యుల అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో 300 మందికి సాంబార్ అన్నము, ఉలగడ్డ కుర్మా, కేసరి, మినరల్ వాటర్ అందించారు. ఏ.ఎస్. ఫౌండేషన్ ఆధ్వర్యంలో అవిలాల లో వెలసివున్న శ్రీ కపిలేశ్వర స్వామికి, పార్వతి అమ్మవారికి, శ్రీ పొక్కాలమ్మతల్లి, శ్రీ పిల్లారేశ్వర స్వామి వారికి నైవేద్యం సమర్పించి స్వామివారి ఆశీస్సులతో రుయా హస్పిటల్ గేటు వద్ద రోగులకు మరియు వారి కుటుంబ సభ్యులకు, తిరుమలకు వెళ్ళు భక్తులకు, పేదలకు అందించారు. ఈ కార్యక్రమంలో ఏ.ఎస్. ఫౌండేషన్ అధినేత అవిలాల శ్రీధర్, పూడి ముని కృష్ణారెడ్డి, శాంబయ్య, మునికృష్ణ, పిళ్లై, పద్మనాభం, నాగూర్, వెంకట్ రాయల్, కిరణ్, భువనేశ్, వరమ్మ, రమ తదితరులు పాల్గొన్నారు.


## 100 రోజులు ఉచితముగా, కొరియర్ ద్వారా మందులు

**SOLEN**
**PHARMACEUTICALS**

1. Solcal - Calcium Citrate 1000 mg+Vitamin D3.200 IU+Mg+Zinc.
2. Solfer - XT - Ferrous Ascorbate 100mg+Folic acid 1.5mg(Iron).
3. S-Fenac -Acelofenac 100 mg+Paracetamol 350 mg.

- Medicines are WHO-GMP Certified.
- Take your Doctor's approval.
- For Sistakaranam Families.
- Your details will be kept confidential.

**CONTACT: 8074800939**


## శిష్టకరణ కుటుంబానికి నిత్యావసర వస్తువులు అందచేత



విజయనగరం పుల్సాకు డబల్ కాలనీలో శిష్టకరణ సభ్యురాలు శ్రీమతి రఘుపాత్రుని లలిత ఇటీవల మృతి చెందిన నేపథ్యంలో శ్రీ రఘుపాత్రుని రవికుమార్ ను శిష్టకరణ ప్రతినిధులు సర్వ శ్రీ ఎంపీ జి ఈశ్వరరావు, బలివాడ వెంకట రమణారావు, బుధరాయవలస మధుసూదన్ రావు పరామర్శించారు మరియు నిత్యవసర వస్తువులు అందజేశారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో నిరుపేద శిష్టకరణ కుటుంబ సభ్యులను సంఘం తరపున ఆదుకుంటామని తెలియపరిచారు. కార్యక్రమంలో పలువురు శిష్టకరణ సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందజేత




ఆనందపురం మండలం గంభీరం పంచాయితీ బోయపాలెం జిల్లా పరిషత్ హై స్కూల్ పదవ తరగతిలో బాగా చదివే ఉత్తమ విద్యార్థులకు, విశ్వభారత్ సంస్థ వారు నిర్వహించే ప్రతిభా పరీక్షలలో ఉత్తీర్ణులైన విద్యార్థినీ విద్యార్థులకు, విశ్వభారత్ సంస్థ చైర్మన్ బలివాడ రమేష్ మెరిట్ సర్టిఫికెట్ 500 రూపాయల నగదుని బహుకరిస్తూ పాఠశాల అభివృద్ధి నిమిత్తం విరాళంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఐ వి కొండబాబుకి అందజేశారు.

ఈ సందర్భంగా సంస్థ చైర్మన్ బలివాడ రమేష్ మాట్లాడుతూ మేము ఇచ్చే కానుక చిన్నది కావచ్చు, కానీ ఇది వారి ఉన్నత విద్యాభ్యాసానికి ఓ మంచి ప్రోత్సాహం అని భావిస్తున్నామని సభాముఖంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మధురవాడ బ్రాంచ్ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ ఎస్ గౌరీశ్వరమ్మ, బోయపాలెం ప్రధానోపాధ్యాయులు ఐ వి కొండబాబు, పాఠశాల ఎస్ యం సి చైర్మన్ చల్లా రామిరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విశ్వభారత్ సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

# బహిరంగ వేదిక

## అప్పన్న ఆటోగ్రాఫ్స్ -బాసంగి సురేష్




### సోములు మామ

ఇప్పుడు నేవు గానీ, మా సిన్నప్పుడు మా ఊరిల గొర్రి పందేలు అయ్యీవి. అక్కడే కోడి పందేలు కూడా అయ్యీవి. పందెం అంటే అదొక జాతర లాగా అయ్యీది. సిల్లర కొట్లు, బట్టల కొట్లు, టిఫిన్ ఓటేలు, సారా అమ్మకాలు, పేకాటలూ అన్నీనూ. ఊరు అవతల నడిమింటోలు మామిడి తోట పక్కన పెద్ద కాలీ జాగా ఉండీది. తోట లోన దుకాణాలు, ఆ కాలీ జాగాల పందేలు.

గొర్రిపోతు పందేలనీసరికి మా సోములు మామ గేపకమొస్తాడు. పేరు సోములే కానీ అందరూ పందేల సోములు అనే పిలిసీవోలు. పందేలు మీద బొల్డు డబ్బు సంపాదించాడు. అందుకే పందేల సోములు అనీవోళ్ళు. ఇప్పుడు లేడు. సచ్చిపోయి సేన్నాల్లయ్యింది.

సోములు మామ కాడ సొట్ట గొర్రిపోతు ఉండీది. దానికి ఒక కాలు సొట్ట. అయినాసరే వరాసగ పద్దెనిమిది పందేలు కొట్టింది. సోములు మామకి అదంటే గొప్ప పేమ. దాన్ని గొప్ప జాగర్తగ సూసుకునీవోడు, సొంత పిల్లడిల్లాగా. అదే ఆడి కొడుక్కి నచ్చలేదు. అందుకే సోములు మామ కొడుకు శంకరి కి ఆ గొర్రె అంటే కోపం.

అసలు ఈ పందేలు ఎప్పున్నించి అవుతున్నాయో తెలీదు గానీ, పందెం అంటే మా ఊరిల పండుగే. సుట్టుపక్కల ఊరోల్లే కాదు సికాకులం, ఇసాకపట్నం నుంచి కూడా వొచ్చీవోల్లు జనం. దూరం నుంచి ఒచ్చినోళ్ళు ఒక రోజు ముందలే వొచ్చి బరికాడ బస సేసీవోలు.

సోములు మామకి లేక లేక కొడుకు పుట్టాడు, ఆడి పేరే శంకరి. ఆడు సిన్నప్పుడు సూడ్డానికి బాగా ఉండీవోడు గానీ, రెండేళ్లు అవుతున్నా నడక రాలేదు. ఆ బెంగతో ఉన్న సోములు మామకి సాకలి పారిసెట్టి ఒక పసర మందు ఇచ్చి రోజూ పొద్దుట, సాయంత్రం పిల్లోడి ముడుకులుకి రాసి నడిపించమని సెప్పాడు.

రోజూ పొద్దుటే కొడుకు రెండు కాళ్ళు ముడుకులుకి పసర మందు రాసి, ఆడి సేతులు పట్టుకొని ఈదిల ఈ సివర్నించి ఆ సివరి దాకా మెల్లిగ నడిపించీవోడు. అప్పుడు సెంద్రమ్మ టీ దుకాణం కాడ రెండు ఇడ్లీలు పాలు, పంచదార ఏసి తినిపించీవోడు. మళ్లీ సాయంత్రం నడిపించిన తరువాత బిస్కట్లు ఇప్పించీవోడు. ఎప్పుడూ కొడుకుని ఎనకేసుకుని తిరిగీవోడు సోములు మామ. ఆడూ అయ్యని ఒదిలి వుండీవోడు కాదు.

ఊరులోని జనాలు అందరిలాగే సోములు మామకీ పందేలంటే ఇష్టమే. కొడుకుని పట్టుకొని పందెం తోటకి ఎల్లీవోడు. సోములు మామ జాతకమేటో గానీ, పేకాట ఆడినా, పందేలు కాసినా గెలిసీవోడు. సాయంత్రానికి వందో, రెండొందలో వచ్చీవి. ఇంటికి ఎల్తున్నప్పుడు కొడుక్కి కజ్జిపుండలు, వర్రగారిలు కొని ఇచ్చీవోడు తిండానికి.

అప్పుడు పందేలు వేలకు వేలు కాసీవోలు. పందెం ఓడిపోతే డబ్బులుకి తోడు ఒక వేళ ముందు గాని మాట అనుకుంటే, ఓడిపోయిన గొర్రిని కూడా గెలిసినోలికి ఇచ్చీయాల. కొంతమంది ఆల గొర్రె ఓడిపోతే కోపమో, అవమానం బరించలేకో తెలీదు గానీ ఓడిపోయిన గొర్రెని అక్కడే సంపీసీ ఆ మాంసం అమ్ముకొని, ఎల్లిపోయీవోళ్ళు.

దసరా పండుక్కి పుట్టిన గొర్రెపిల్లలైతే బాగా పెరుగుతాయని ఆటిని తెచ్చి, పెంచి పందేలకి సిద్ధం సేసీవోలు. పందెం పోతుని సాలా జాగర్తగ పెంచీవోలు. బలానికి మంచి తిండి పెట్టీవోలు. ఒక సెక్క బల్లకి గుద్దించి దెబ్బలాట నేర్పించీవోలు. ముహూర్తాలు కట్టించుకుని పందేనికి బయలుదేరీవోళ్ళు.

ఒకపాలి ఆల పొలం కాడ ఉన్న గొర్రెల మందలోని ఒక గొర్రె పిల్ల దానికన్నా పెద్ద గొర్రెపిల్లల తోటి దెబ్బలాడ్డం సూశాడు సోములు మామ. దగ్గిరికెల్లి సూస్తే ఆ గొర్రెపిల్లకి ఒక కాలు సొట్ట, అయినా సరే పౌరుషంగా దెబ్బలాడతంది. దాని ధైర్యాన్ని సూసిన సోములు మామ కి దీన్ని పందెం పోతు సేస్తే బాగుంటాది అని ఆలోసన వొచ్చింది.

సోములు మామ పట్టుదల గల మనిషి. నడకొస్తాదో రాదో అనుకున్న కొడుక్కి పట్టుదలతో నడక ఒచ్చినట్టు సేసాడు. గట్టిగ తలుసుకుంటే ఏదైనా జరుగుతాది అని నమ్మకం సోములు మామది. ఎంటనే కోనారితో మాట్లాడి అడిగినంత రేటు కి ఒప్పుకొని సొట్ట గొర్రెపిల్లని మంద నుంచి ఇడదీసి ఇంటికి తెచ్చుకున్నాడు.

పందెం పోతు పెంపకం అంటే మామూల్లు ఇసయం కాదు. బలమైన తిండి పెట్టాల. దాని ఆరోగ్యం జాగర్తగా సూసుకోవాల. అవన్నీ సోములు మామకి తెలుసు. ఇంటికి తెచ్చిన సొట్ట గొర్రి పిల్లని కన్న బిడ్డలాగా ప్రేమతో పెంచాడు.

తెల్లారి నాలుగు గంటలకి లేచి ఏటికాడికి తీసుకెల్లి ఇసకల నడిపించీవోడు. ఆ తరవాత ఏటిలోన ఈత. ఇంటికొచ్చిన తరువాత ఉలవలు, తౌడు కలిపి ముద్దలు చేసి తినిపించీవోడు. సాయంత్రం మళ్ళీ నడక్కి తీసుకెల్లీవోడు. ఇంటికొచ్చిన తరవాత పాలు, గుడ్లుతోని తిండి పెట్టీవోడు. పడుకోడానికి గడపల సదుపాయమైన సోటు. ఏసవి కాలం అయితే గాలికి కరంటు ఫేన్ కూడా పెట్టీవోడు. గొర్రెపిల్లకి ఇంత ముద్దు సెయ్యడం కొడుకు శంకరి కి నచ్చీది కాదు. దాన్ని తెచ్చినకానించి మా నాయనకి నా మీద ప్రేమ తగ్గిపోయింది అని ఉడుక్కునీవోడు. అందుకే ఆ గొర్రెపిల్లని ఇరోధి లాగా సూసీవోడు శంకరి.

సొట్ట గొర్రె పెరిగి పందేనికి రడీ అయ్యింది. మంచి ముహూర్తం కట్టించి పందెం పెద్దలకు చెప్పాడు సోములు మామ. పెద్దమనుషులు సరే అన్నారు. ‘ఈడి ఆశ గానీ, ఆ సొట్ట గొర్రె పందెం ఎలాగ కొడతాది’ అన్నారు ఊరులోని జనం. ‘ఇది ఎలాగా ఓడిపోతాది. పందెం అయింతర్వాత దీన్ని సంపేస్తే సరి’ అన్నాడు శంకరి. ‘ఇది ఓడిపోదు, గెలుస్తాది సూడు’ అన్నాడు సోములు మావ.

పందెం తోట జనాలతో కిటకిట లాడిపోతంది. పందెంల కొత్త గొర్రె ఉంది అంటే సూడ్డానికి జనాలు మరీ ఎగబడి వచ్చేస్తారు. పందెగాళ్ళు రెండు గొర్రెల్ని పట్టుకొని ఎదురెదురుగా పెట్టి వదుల్తారు దెబ్బలాటకి. ఆటిని ఎదురెదురుగా పెట్టి వొదిలితే దొమ్మీ అంటారు. కొత్త గొర్రెలు పందెం లో ఉంటే ఇలాగ సేస్తారు. అలవాటు పడిన పాత గొర్రెపోతులైతే బరీ లో రెండు వైపులా దూరంగా తీసుకెళ్లి వదుల్తారు. దీనికి ఎత్తుడు అంటారు. అంత దూరం నుంచి ఒకదాన్ని ఒకటి సూసుకుని పరిగెత్తుకోని వచ్చి బుర్రలు గుద్దుకొని దెబ్బలాడుకుంటాయి.

సోములు మావ సొట్టగొర్రికి ఇదే తొలి పందెం కదా అని దొమ్మీ లెక్కన వొదిలారు. అవతలి పోతు అప్పుడుకే రెండు పందేలు కొట్టి మాంచి ఊపు మీద ఉంది. దాని దెబ్బకి సొట్ట గొర్రె ఎనక్కి పడిపోయింది. రెండో దెబ్బకి పందెం అయిపోద్ది అనుకున్నారు సూస్తున్న జనాలు.

పెద్ద కొమ్ములు తోటి బుర్ర ఊపుతూ సూస్తంది అవతలిపోతు. దానికేసి ఒక పాలి సూసి మెల్లిగ లేగిసి ముందుకు మూడు అడుగులేసి ఒక్కసారి దాని మీదకి ఎగిరి గట్టిగ గుద్దింది సోములు మామ గొర్రి. అప్పుడు బుర్ర దించి రెండడుగులు ఎనక్కి ఏసింది అవతలి గొర్రిపోతు. దాని మీదకెల్లి మళ్ళీ గట్టిగ గుద్దింది సోములు మామ గొర్రి. అప్పుడు అవతలి గొర్రె పరిగెత్తి వొచ్చి గట్టిగ గుద్దింది.

పది నిమిషాలు గట్టిగా దెబ్బలాడుకున్నాయి. అప్పుడు ఆటిని ఇద్దరు పందెగాళ్ళు పట్టుకొని ఎనక్కి దూరం లాక్కొని ఎల్లి ఎత్తుడు పద్ధతిలో వదిలారు. రెండూ సుమారు అరగంట వరకు దెబ్బలాడుకున్నాయి. ఆకరికి సోములు మామ అనుకున్నట్టు సొట్ట గొర్రే గెలిసింది.

ఒకటి కాదు, వరాసగ పద్దెనిమిది పందాలు కొట్టింది. సోములు మామ పేరు పందేల సోములు అయిపోయింది. పందేలు గెలిసి డబ్బులు కూడా సంపాదించాడు.

పద్దెనిమిది పందాలు కొట్టిన తరవాత ఒకపాలి ఓడిపోయింది సోములు మామ గొర్రె. పోనీలే అనుకున్నాడు, మళ్ళీ ఓడిపోయింది. సోములు మావకి అనుమానం వొచ్చి పశువులు డాక్టర్ కి సూపించాడు. దానికి కంటి సూపు తగ్గింది అని సెప్పాడు డాక్టరు. ఇంజక్షన్లు సేసి మందులు ఇచ్చాడు. దానితోటి మళ్ళీ తేరుకొని అయిదు పందేలు కొట్టింది. ఆ తరవాత మళ్ళీ ఓడిపోయింది. ఈ సారి ‘సూపు పోయింది. మందులు పనిసెయ్యవు’ అని సెప్పేడు డాక్టరు.

‘దాని పని అయిపోయింది కదా, పండుక్కి ఏట ఏసేస్తే అయిపోద్ది’ అన్నాడు శంకరి. ‘ముసిలి అయిపోతే నాకూ సంపేత్తావా’ అన్నాడు కోపంగా సోములు మామ.

ఎందుకు అలాగ అన్నాడో గానీ, వారం తిరక్క ముందే గట్టిగా గుండురాయిలాంటి సోములు మావ ఆటాత్తుగా గుండె పోటు ఒచ్చి సచ్చిపోయాడు. దానికేటి అర్థం అయిందో గానీ ఆ రోజు నుంచి తిండి మానీసింది సొట్ట గొర్రి.

సోములు మావ పెద్ద కార్యం సెయ్యడానికి ఏర్పాట్లు సేస్తన్నాడు శంకరి. తెల్లారితే కార్యం అనగా, ముందురోజు రాత్రి సొట్టగొర్రి సచ్చిపోయింది. సోములు మామ కార్యం బోజనాలు లోకి సొట్ట గొర్రి మాంసం వండించి పెట్టాడు శంకరి.

‘సోములు సచ్చిపోయాడని బెంగతోటి అది సచ్చిపోయిందా, లేకపోతే కావాలనే ఎవులైనా సంపీసారా?’ సొట్ట గొర్రి సావు గురించి ఊరులోని జనానికి వొచ్చిన అనుమానం ఇప్పుడికీ అనుమానంగానే ఉండిపోయింది.

*-బాసంగి సురేష్*

# బహిరంగ వేదిక

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ తో



1) 05.09.2010 వ తేదీన జాతీయ స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారానికి ఎంపికైన సందర్భంగా, ఆ ముందు రోజు 04.09.2010 వ తేదీన ప్రధాన మంత్రి కార్యాలయానికి ఆహ్వానించి, ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ గారు కుదమ తిరుమలరావుకు శుభాకాంక్షలు తెలిపారు.



2) అదే సంవత్సరంలో జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డు గ్రహీతలతో.

భారత దేశాన్ని అభివృద్ధి వైపు పరుగులు పెట్టించిన మహనీయుడు, అత్యంత నిజాయితీ పరుడు (పదేండ్ల) మాజీ ప్రధాని గౌరవ మన్మోహన్ సింగ్ గారికి అశృనివాళి.

## ఊరు -పేరు

**పాలకొండ (పార్వతీపురం మన్యం జిల్లా)**

పాలకొండకు సాహిత్య పరిభాషలో క్షీరగిరి అని ఆ రోజుల్లో పిలిచేవారు."గ్రామంబన్నది లేదు క్షీరగిరి దేశంబంధు నెందెనియన్" అని నాటి సుప్రసిద్ద కవి అడిదం సూరకవి (1720-85) కీర్తించాడు. పాడి, పంటలతో ఈ గ్రామం వర్ధిల్లుచున్నందున సూరకవి ఈ విధంగా కితాబు నిచ్చినట్టు గ్రహించవచ్చు. ఇంతకీ పాలకొండకు ఆ పేరు ఎలా వచ్చిందో చూద్దాం. అప్పట్లో దాదాపుగా ప్రతి ఒక్కరి ఇంట్లో పాడి పశువులు ఉండేవి. సహజంగానే పాల ఉత్పత్తులు ఎక్కువగా ఉండేవి. సమీపంలోనే సీతంపేట కొండలున్నాయి. దీంతో ఈ గ్రామానికి పాలకొండ అని నాటి పెద్దలు నామకరణం చేసినట్టు స్పష్టమవుతోంది. ఈ విషయాన్ని స్థానిక పత్రికా రచయిత వాండ్రంగి వెంకటగిరి ధ్రువీకరించారు. పాలకొండ పట్టణంలో ప్రస్తుతం ఉన్న నగర పంచాయతీ కార్యాలయం ఒకప్పటి రాజుల మట్టికోట. పాలకొండ సంస్థానాన్ని గిరిజన జాతాపు (కోదు) దొరలు 18,19 శతాబ్దాలలో పరి పాలించారు. ఈ పాలకులకు ఈస్ట్ ఇండియా కంపెనీతో సత్సంబంధాలు ఉండేవి. ఇక జాతాపు రాజుల్లో చిట్టచివరి రాజు పేరు వేంకట పతిరాజు (1791-1828) వీరిది వీరఘట్టంనకు సమీపంలో ఉన్న అచ్చువువలస. అక్కడ రాజుల పూర్వీకుల సమాధులు న్నాయి. రాజుల ఇలవేల్పు కోట దుర్గమ్మవారు. ఈ రాజుల మట్టి కోట సమీపంలోనే కోట దుర్గమ్మ ఆలయాన్ని నిర్మించారు. ఈ రాజులే పట్టణ శివార్లలో ఉన్న గోకర్ణేశ్వర స్వామి ఆలయాన్ని నిర్మించారు. పాలకొండ అనగానే ముందుగా గుర్తుకొచ్చేది కోట దుర్గమ్మ తల్లి. కాగా పాలకొండ నగర పంచాయతీయే కాకుండా శాసనసభ నియోజకవర్గ కేంద్రం, అలాగే రెవెన్యూ డివిజన్ కేంద్రం. గిరిజన ప్రాంతానికి ముఖద్వారం లాంటిది. ఇక్కడ ప్రసిద్ధి చెందిన ఆలయాల్లో జగన్నాథ స్వామి, గాయత్రి మాత, ఉమారుద్రకోటేశ్వర స్వామి, భోగలింగేశ్వరస్వామి, కంచి కామాక్షి ఆలయాలున్నాయి. విద్యాపరంగా కూడా ఈ పట్టణం వికాస దశలోనే ఉంది.




**సరస్వతిపల్లె**

(అన్నమయ్య జిల్లా) త్రిదేవులుగా పేర్కొనే లక్ష్మీ, సరస్వతీ, పార్వతిలలో లక్ష్మీదేవి, పార్వతిదేవి పేరుతో ఎన్నో గ్రామాలు ఉన్నాయి. అయితే సరస్వతీదేవి పేరుతో ఉన్న ఒకే ఒక గ్రామం అన్నమయ్య జిల్లా రామాపురం మండలంలో ఉంది. అదే సరస్వతిపల్లె. ఈ పల్లె తొలి పేరు మాదిగ పల్లె. అయితే ఓ సామాజిక వర్గం పేరుతో ఈ పల్లె ఉండడం సమంజసంగా లేదని భావించిన బ్రాహ్మణ సామాజిక వర్గం వారు గ్రామీణులతో చర్చించి ఏకాభిప్రాయంతో సరస్వతిపల్లెగా పేరు మార్చారు. ప్రభుత్వ రికార్డుల్లో ఈ పేరే ఉంది. అయితే ఈ ఊరికి కొత్తగా పేరు పెట్టిన బ్రాహ్మణ సామాజిక వర్గం వారు ఉద్యోగ, ఉపాధి కోసం వేరే ప్రాంతాలకు వలస పోయారు. గ్రామ పంచాయతీ జనాభా 1442 గా ఉంది. అక్షరాస్యత శాతం 51గా ఉంది. ఈ పంచాయతీ పరిధిలో ఉడుమువారి పల్లె, నాయనవారిపల్లె, ఎస్.సి.వాడ గ్రామాలున్నాయి. 2 మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలు, ఉర్దూ బోధనా మాధ్యమంగా ఓ పాఠశాల ఉంది. గ్రామ సచివాలయం కూడా ఉంది.

*విశాఖ సంస్కృతి మాసపత్రిక, జనవరి 2025 సౌజన్యంతో*
*--వాండ్రంగి కొండలరావు*

# సౌభ్రాతృత్వ పుట – ఆంధ్ర ప్రదేశ్



## ఉద్యోగార్థుల కొరకు విశాఖ శిష్టకరణ సేవా సంఘం కంచరపాలెం ప్రత్యేక కార్యక్రమం

విశాఖ శిష్టకరణ సేవా సంఘం కంచరపాలెం ప్రత్యేక కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్న సంగతి మన సభ్యులకు తెలిందే!! వచ్చే ఫిబ్రవరి మొదటి వారంలో ఈ కార్యక్రమానికి శ్రీకారం చేద్దామని నిర్ణయానికి వచ్చాం. నిరుద్యోగార్థులకు ఇది ఎంతో ఉపయోగకరమని భావిస్తున్నాం. ఇప్పటికే చాలా నిరుద్యోగార్థుల బయోడేటాలు వచ్చాయి. అవన్నీ సేకరించి, ఒక ఫైల్ చేస్తున్నాము. ప్రింట్ అవుట్ కూడా తీస్తున్నాము. కొన్ని ప్రైవేటు ఉద్యోగాలు ఇచ్చుటకు కొంతమంది ముందుకు వస్తున్నారు. వాళ్లకి ఈ ప్రింట్ అవుట్ కాపీలు ఇచ్చి, ఇంకా ఎవరైతే ప్రయివేట్ ఉద్యోగాలు ఇప్పించగలిగే అవకాశాలు ఉన్న వాళ్ళకి ఈ పిడిఎఫ్ కాపీలు అందించి, వారిద్వారా సహకారం పొందగలిగే ప్రయత్నం చేస్తున్నాం. ఈ కార్యక్రమం నిర్వహించే రోజు అక్కడికి వచ్చిన నిరుద్యోగార్థుల కొంతమందితో ఉద్యోగాలు ఇవ్వగలిగే అతిథులు ద్వారా ఇంటర్వ్యూలు కూడా చేసి వాళ్లకి నచ్చినట్లయితే ఆ ఉద్యోగాల్లో జాయిన్ అవ్వమని వాళ్ళు కోరుతున్నారు. కావున మన బంధువులు ఎవరైనా ప్రైవేటు ఉద్యోగం కోసం ఎదురు చూస్తుంటే ఈ క్రింద బయోడేటా ఫుల్ చేసే పంపమని కోరుచున్నాము. టైం తక్కువ ఉన్నది క్రింద చూపబడిన వాట్సాప్ నెంబర్ బలివాడ హరిబాబు 9494745837 కి గాని, VSKSS KCP ఈమెయిల్ jobaspirants@gmail.com కు పంపండి. త్వరలో పూర్తి వివరాలు అందిస్తాం.

Full Name Surname

Father Name

Residence place and address

Mobile no

Date of birth

Educational qualification

Any techinical education details

Present job, if any

Signature

ఇలా నింపి పంపండి.

*- విశాఖ శిష్టకరణ సేవా సంఘం కంచరపాలెం*

# సౌభ్రాతృత్వ పుట – ఆంధ్ర ప్రదేశ్

## శిష్టకరణం ఉద్యోగార్థుల సమావేశం- ఎజెండా

**విశాఖ శిష్టకరణ సేవా సంఘం-కంచరపాలెం**

శిష్టకరణ యువ ఉద్యోగార్థులు/ కెరీర్ కోరుకునేవారు సమావేశానికి హాజరు కావాలని మనవి.

తేదీ: 7-2-2025 శుక్రవారం

సమయం: మధ్యాహ్నం 1-30 నుండి సాయంత్రం 4-30 వరకు

వేదిక: నిరంజన్ ధ్యాన మందిరం, దొండపర్తి, విశాఖపట్నం

సంక్షిప్త వివరాలను సమర్పించిన యువ శిష్టకరణ ఉద్యోగ ఆశావహులు హాజరు కావాలని మనవి. వివరాలు సమర్పించని వారు కూడా సమావేశ రోజున రిజిస్ట్రేషన్ కౌంటర్‌లో తమ సంక్షిప్త వివరాలను సమర్పించవచ్చు (ఉచితం).

**కార్యక్రమం యొక్క అజెండా**

మధ్యాహ్నం 1-30 నుండి 2-30 వరకు

పాల్గొనేవారి నమోదు

ప్రార్థన మరియు స్వాగత ప్రసంగం, శ్రీ బలివాడ హరిబాబు

సమావేశ లక్ష్యాలు మరియు అజెండా శ్రీ సదాశివుని లక్ష్మణరావు

VSKSS-కంచరపాలెం బృంద సభ్యుల ప్రసంగం మరియు వారి సూచనలు.

శ్రీ ఆదిన్వరూప్ గారు, శ్రీ JVCబాబు గారు, శ్రీ DSV గోపీకృష్ణ గారు ప్రసంగం (తర్వాత ఇద్దరూ తమ సంస్థలలో ఖాళీల కోసం స్పాట్ ఇంటర్వ్యూలను నిర్వహించడానికి వేదిక 2కి వెళతారు) మరియు ఇతర అతిథి వక్తలు.

మధ్యాహ్నం 2-30 -మధ్యాహ్నం 3-15 వరకు

శ్రీ గౌరీ ప్రసాద్ MP మాక్ ఇంటర్వ్యూలను నిర్వహిస్తారు మరియు ఇంటర్వ్యూలను ఎలా ఎదుర్కోవాలో మరియు ఉద్యోగాలు పొందడంలో ఎలా విజయం సాధించాలో చిట్కాలను అందిస్తారు.

(తర్వాత ఆయనను వేదిక 3 కి తీసుకెళ్లి మాక్ ఇంటర్వ్యూలు నిర్వహిస్తారు)

మధ్యాహ్నం 3-15-3-30

CA మరియు వాణిజ్య రంగాలలో కెరీర్‌ను ఎలా తీసుకోవాలో శ్రీ DSV గోపీకృష్ణ ప్రసంగం

మధ్యాహ్నం 3-30-3-45

శ్రీ VTB పట్నాయక్ గారు RRBలు, IBPS, బ్యాంకులు మొదలైన పోటీ పరీక్షలలో ఎక్కువ మార్కులు సాధించడానికి చిట్కాలను అందిస్తారు

మధ్యాహ్నం 3-45-4pm

లేఖ బృందం శ్రీ M N రావు వ్యాపారాన్ని ఎలా ప్రారంభించాలి మరియు వ్యాపారం లేదా స్వయం ఉపాధి వెంచర్లలో ఎలా విజయం సాధించాలి అనే దానిపై ప్రసంగం చేస్తారు

సాయంత్రం 4 నుండి:

స్పాట్ ఇంటర్వ్యూలో విజయవంతమైన అభ్యర్థులకు తాత్కాలిక ఉద్యోగ ఉత్తర్వుల జారీ.

*********

**వేదిక-2**

మధ్యాహ్నం 2-30 - సాయంత్రం 4 వరకు: ఎంపికైన అభ్యర్థులకు స్పాట్ ఇంటర్వ్యూలు

1) శ్రీ ఆదిన్వరూప్ తన సంస్థ శాఖలలోని కొన్ని ఖాళీల కోసం వాక్-ఇన్ లేదా స్పాట్ ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నారు.

2) శ్రీ జె.వి. చంద్రబాబు తన సోలెన్ ఫార్మా సంస్థలో ఖాళీ కోసం స్పాట్ ఇంటర్వ్యూలు నిర్వహిస్తారు

*********

**వేదిక-3**

మధ్యాహ్నం 3-15-సాయంత్రం 4

శ్రీ గౌరీ ప్రసాద్ ఎంపీ చే మాక్ ఇంటర్వ్యూలు



## శిష్టకరణ సేవాసమితి, రాజమహేంద్రవరం నూతన సంవత్సర క్యాలెండర్



శిష్టకరణ సేవాసమితి. రాజ మహేంద్రవరం పూర్వ అధ్యక్షులు ప్రస్తుత గౌరవాధ్యక్షులు అయిన శ్రీ పొట్నూరి శివ సూర్యప్రకాశరావు (సిటిఆర్ఐ రవి) కి సంఘము చే ముద్రించబడిన 2025 నూతన సంవత్సర క్యాలెండర్ను ప్రెసిడెంట్ శ్రీ శేఖరమంత్రి శ్రీనివాసరావు మరియు సెక్రటరీ శ్రీమతి డబ్బేరు విజయ దివాకర్, సర్వ శ్రీ వీనం రామచంద్ర రావు, పక్కి గంగాధర్, వీనం వెంకటరమణ, రౌతుల సూర్య భాస్కర రావు, రౌతుల హనుమాన్ శ్రీ రవి కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ సంఘము క్యాలెండర్ ని అందజేయడం జరిగినది.

ఈ సందర్భంలో త్వరలో ఏర్పాటు చేయు జిల్లా శిష్ట కరణ సమితికి అధ్యక్షులుగా ఉండాలని కోరడమైనది.

## జాతీయ యువజన దినోత్సవాన్ని నిర్వహించిన "అంజనీపుత్ర చిరంజీవి వాకర్స్ క్లబ్"

జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా అంజనీపుత్ర చిరంజీవి వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక కామాక్షి నగర్, అయ్యన్నపేట వద్దనున్న నడక మైదానంలో (కొత్త వాకింగ్ ట్రాక్) క్లబ్ వ్యవస్థాపకధ్యకుడు త్యాడ రామకృష్ణారావు (బాలు) నిర్వహించారు.

కార్యక్రమంలో భాగంగా ముందుగా స్వామి వివేకానంద చిత్రపటానికి క్లబ్ సభ్యులంతా పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం సమాజంలో ఎంతో నిస్వార్థంగా సేవచేస్తున్న యువకులైన మదర్ థెరీసా ప్రజాసేవా సంఘం & బ్లడ్ డోనర్స్ క్లబ్ వ్యవస్థాపకధ్యక్షుడు త్యాడ ప్రసాద్ పట్నాయక్ కు, పట్టణ తెలుగు యువత అధ్యక్షుడు, సంఘ సేవకులు మాతా బుజ్జి కు, జనసేన యువనాయకుడు లోపింటి కళ్యాణ్ కు, అమ్మా సేవాసమితి వ్యవస్థాపకులు లక్కీ భాస్కర్, అమ్మా సేవాసమితి సభ్యులు అబ్బాస్ కు ముఖ్య అతిథులుగా హాజరైన క్లబ్ గౌరవ అధ్యక్షులు డాక్టర్ ఎ.ఎస్. ప్రకాశరావు మాష్టారు, ఎలక్ట్ గవర్నర్ ఆరికతోట తిరుపతిరావు, శ్రీ సాయి కృష్ణా వాకర్స్ క్లబ్ పెద్దలు టి. రమణ లచే సత్కరించటం జరిగింది.

ఈ సందర్భంగా డిస్ట్రిక్ట్ -102, ఎలక్ట్ గవర్నర్ ఎ. తిరుపతి రావు మాట్లాడుతూ యువతను చైతన్య వంతుల్ని చేసిన సుప్రసిద్ధ గొప్ప ఆధ్యాత్మిక వేత్త, యోగి, విదేశాల్లో సైతం హిందూధర్మం విశిష్టతను, భారతీయ సంస్కృతిని, గొప్పతనాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయులు శ్రీ స్వామి వివేకానందని అటువంటి మహనీయున్ని యువతంతా ఆదర్శంగా తీసుకోవాలని కోరారు.



# సౌభ్రాతృత్వ పుట – ఛత్తీస్గఢ్

## మేయర్ పదవికి బీజేపీ అభ్యర్థిగా శ్రీమతి పద్మజ



బిలాస్పూర్‌కు చెందిన నా సోదరి శ్రీమతి పూజా విధాని (ఎల్. పద్మజ పట్నాయక్) బిలాస్పూర్ మేయర్ పదవికి BJP అభ్యర్థిగా నామినేట్ అయిన విషయాన్ని మా శిష్టకరణం అందరితో పంచుకోవడానికి చాలా సంతోషంగా ఉంది....

మీ విలువైన పరిచయాలతో & మీ ఆశీస్సులతో ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా మద్దతివ్వాలని మా శ ష్టకరణంలందరినీ అభ్యర్థిస్తున్నాము

*లంబురు శ్రీనివాస*

*అధ్యక్షుడు, శి ష్టకరణం సమాఖ్య, దుర్గ్-భిలాయ్,*

## శ్రీ జి. ఎస్. పట్నాయక్ ప్రదర్శన

శ్రీ జి. ఎస్. పట్నాయక్ ప్రదర్శన, యు ట్యూబ్ లింక్ ద్వారా 31/12/2024 ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భముగా:

https://youtu.be/NkS9GyoFcgU?si=KwowuFH_6NB4KGoC



## శిష్టకరణం సమాఖ్య, దుర్గ జిల్లా AGM మరియు పిక్నిక్

2025 జనవరి 5న సెక్టార్ 1 పార్క్‌లో శిష్టకరణం సమాఖ్య, దుర్గ జిల్లా వార్షిక సర్వసభ్య సమావేశం (AGM) మరియు పిక్నిక్ నిర్వహించబడింది. సుమారు 122 మంది శిష్టకరణాలు ఈ సమావేశానికి హాజరయ్యారు.

ఈ సందర్భంగా కొత్త కార్యవర్గానికి ఎన్నికలు నిర్వహించబడ్డాయి, ఇందులో కింది సభ్యులను ఎన్నిక చేశారు:

శ్రీ లుంబురు శ్రీనివాస - అధ్యక్షుడు
శ్రీ ఉరిటి సుధాకర్ - ప్రధాన కార్యదర్శి
శ్రీ ఆర్. మనోజ్ - కోశాధికారి

మిగిలిన కార్యవర్గ సభ్యుల పదవులకు వచ్చే కార్యవర్గ సమావేశంలో నియామకాలు జరగనున్నాయి.

# సౌభ్రాతృత్వ పుట – పశ్చిమ బెంగాల్

## ఖరగ్‌పూర్ గెట్ టుగెదర్ టీం సభ్యులు



వెనుక వరుసలో (ఎడమ నుండి కుడికు)
1) శ్రీ ఉరిటి తారకపట్నాయక్
2) శ్రీ డబ్బీరు వసంతకుమార్
3) శ్రీ శ్రీనివాస్ కంటి మహంతి
4) శ్రీ డబ్బీరు కిషోర్
5) శ్రీ సాహిని శేఖరపట్నాయక్
6) శ్రీ మంత్రి బాలగంగాధర్
7) శ్రీ కృష్ణపాత్రుని గోవింద్
రెండవ వరుస (ఎడమ నుండి కుడికు)
8) శ్రీ ఉద్ధండ కామేష్
9) శ్రీ డబ్బీరు నాగభూషణం
10) డా. బలివాడ నాగేశ్వరరావు (నాగు)
11) డా. వాండ్రంగి సాయిబాబు
12) డా. వాండ్రంగి నవీన్ కుమార్
13) శ్రీ చౌదరి విష్ణు ప్రసాద్, కౌన్సిలర్
14) శ్రీ అంపాలం రాజేష్
15) శ్రీ మంత్రి వెంకట్ రాజ్
చిత్రం లో లేనివారు:
16) శ్రీ శేఖరమంత్రి రమేష్
17) శ్రీ మునగవలస రామకృష్ణ
18) శ్రీ మంత్రి S N మూర్తి
19) శ్రీ యమ్ విషాల్
20) శ్రీ మణిపాత్రుని ఖుష్షురాజ్
21) శ్రీ Ch R N పట్నాయక్

## క్యాలెండర్‌లో లేఖ అవార్డు ఫోటో

భాజాపా సమృతక్ మంచ్ సీనియర్ సిటిజన్స్ మోర్చా క్యాలెండర్ మొదటి పేజీలో లేఖ భూషణ అవార్డును అందుకుంటున్న శ్రీమతి రాజ్‌కుమారి పాత్రో ఫోటో ముద్రించారు. అభినందనలు మేడమ్!







# సౌభ్రాతృత్వ పుట – ఒడిశా

## శిష్టకరణ సేవ సమితి జేకే పూర్, రాయగడ క్యాలెండర్

ఒడిశాలోని రాయగడ జిల్లా జేకేపూర్‌లోని శిష్టకరణ్ సేవా సమితి నూతన సంవత్సర క్యాలెండర్ విడుదలైంది.

*అధ్యక్షుడు: శ్రీ పట్నాయికుని గౌరీశంకర్ ;*

*కార్యదర్శి: శ్రీ కుప్పిలి సూర్యారావు పట్నాయక్, మరువల్లి వెంకట సత్యనారాయణ*

*ఉపాధ్యక్షుడు: శ్రీ బగ్గం సన్యాసి మోహనరావు*

*ప్రధాన కార్యదర్శి: శ్రీ బుక్కూరు శ్రీనివాసరావు*



# సౌభ్రాతృత్వ పుట – కలం స్నేహితులు

## సాహితీ సేవ లో శిష్టకరణాలు



1) 27-12-2024నాడు విశాఖపట్నంలోని ద్వారకానగర్ పౌర గ్రంథాలయంలో జరిగిన ఒక కార్యక్రమంలో విశ్వ సాహిత్య లలితకళా వేదిక వారి చేతుల మీదుగా సాహితీవేత్తల సమక్షంలో విశాఖపట్నానికి చెందిన ప్రముఖ సాహితీవేత్త మన శిష్టకరణ ప్రముఖులు, లేఖ సాహిత్యరత్న 2024 అవార్డు గ్రహీత అయిన శ్రీ శేఖరమంత్రి ప్రభాకర్ ను సత్కరించారు.



2) కుదమ తిరుమలరావుకు తెరవే శతమాన సాహితీ సత్కారం. జాతీయ స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార గ్రహీత, కడుము పాతపొన్నుటూరు పాఠశాలలో సాంఘిక శాస్త్రోపాధ్యాయునిగా పనిచేస్తున్న కుదమ తిరుమలరావుకు శ్రీకాకుళంలో తెలుగు రచయితల వేదిక ఆధ్వర్యంలో ఆదివారం ఘన సన్మానం జరిగింది. విశ్రాంత జిల్లా విద్యాశాఖాధికారి బలివాడ మల్లేశ్వరరావు, తెరవే అధ్యక్షులు ఉత్తరావల్లి నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి రఘుపాత్రుని వెంకటరమణమూర్తి, ఉమకవి తిరుమలరావును శాలువా, జ్ఞాపిక, ప్రశంసాపత్రాలతో ఘనంగా సన్మానించారు.

3) తెరవే ఆధ్వర్యంలో ఉమాకవి శ్రీ బోగీల ఉమా మహేశ్వర్ రావు సన్మానం. హంస వాహిని పుస్తకవిష్కరణ మహేశ్వరరావు జీవన పరమార్థం,, అందరి దైవం "

నిర్మాతలని పేర్కొన్నారు. తెలుగు రచయితల వేదిక మేజ్... అమ్మే అనే కవితలను చదివి విని పించారు |(తెరవే) ఆధ్వర్యంలో తెరవే ఆధ్వర్యంలో పొందిన కవులకు శాలువా, జ్ఞాపిక, ప్రశంసా |'హంసవాహిని" పుస్తకావిష్కరణ తెరవే శతమాన ఆవిష్కరించిన హంసవాహిని సంకలనం ఐదవదని పత్రంలతో విసి రజనీ ఘనంగా సన్మానించారు.


4) శ్రీ కుప్పిలి వెంకట రాజారావు కు తెలుగు వెలుగు సాహిత్య వేదిక సంబరాలు ఆదిలాబాద్ లో గౌరవ జ్ఞాపిక మరియు ప్రోత్సాహిక బహుమతి పొందారు.



5) రెండు తెలుగు రాష్ట్రాలలో కవితా పోటీలతో ప్రభంజనం సృష్టిస్తున్న ప్రముఖ సాహితి సామాజిక సేవా సంస్థ కవితారుల వేదిక, ఆంగ్ల నూతన సంవత్సర సందర్భంగా గతంలో ఇంకా జీవిస్తావ్ ఎందుకు అనే అంశంపై దేశవ్యాప్తంగా అంతర్జాలం లో నిర్వహించిన కవిత పోటీల్లో అనేకమంది పాల్గొనలా అందులో నరసన్నపేట పట్టణానికి చెందిన శ్రీ ఉద్దండరావు రమణ బాబు ప్రథమ విజేతగా నిలిచినందుకు అభినందనలు.




6) సెగలెరుగని సిరి "స్నేహబంధం" - కవిత రచించిన శ్రీ రామతాత కు చివటం కళానిధి వారిచే ప్రశంసాపత్రం




## చిత్ర కవితలు – జనవరి 2025

గ్రూప్ నియమానుసారం ప్రతి బుధ వారం చిత్ర కవితలు జరుగుతాయి. సభ్యులు ఒక చిత్రాన్ని చూసి, ఆలోచనాత్మకంగా వ్యక్తీకరించిన కవితలను 10 పంక్తులకు మించకుండా రాయాలి. 2025 జనవరి నెలలో చిత్ర కవితలు కార్యక్రమానికి ఇచ్చిన చిత్రాలు ఇక్కడ ఉన్నాయి.









*- గౌరిప్రసాద్ కరకవలస, చిత్రకవిత నిర్వాహకుడు*

*అడ్మిన్స్ బృంద, కలం స్నేహితులు కళావేదిక*

## !! యోగి వేమన !!

జీవిత సత్యాలను శోధించి, మధించి, విశ్లేషించే ఆర్తి
తత్వాలను నిశితంగా, నిష్పక్షికంగా, విమర్శించే శక్తి
నవ్యంగా, హృద్యంగా, ఆచరణీయంగా చెప్పే స్ఫూర్తి
సర్వజన సమ్మతంగా, ఆమోదంగా చెప్పగలిగే యుక్తి
ఈ లక్షణాలన్నీ మూర్తిభవించిన వేమన విప్లవమూర్తి

వేమన చెప్పిన ప్రతీ పద్యం
మనసు రుగ్మతకు మానసిక వైద్యం
నీతి సుగంధాలు వెదజల్లు సాహితీ సేద్యం
ఆయన భావ సంపదలే వాగ్దేవికి నైవేద్యం

వేమన చెప్పిన పద్య కృత్యం
మనిషి అనుభవాల జీవిత సత్యం
జీవనయానంలో తారసపడు ప్రతినిత్యం
జీవితసత్యాలకు చంధస్సు జోడించిన సాహిత్యం

దురాచారాలను నిరసించిన సంస్కర్త
సామ్యవాద సిద్ధాంత సాహిత్య కృతికర్త
మానవ జీవన నైతిక విలువల రూపకర్త
సామాజికచైతన్య నీతిపద్యాల సృష్టికర్త

అందుకే... పురుషులందు పుణ్యపురుషుడు యోగివేమన

*- కోటమహంతి వెంకటరావు(కోవెరా),*
*విశాఖపట్నం, 98491 91092*

# సౌభ్రాతృత్వ పుట – కలం స్నేహితులు

## బాల సాహిత్యం - ప్రాముఖ్యత

బాల సాహిత్యం అనే పదానికి అర్థం చెప్పుకునే ముందు, సాహిత్యం అంటే చెప్పుకుందాం. స+హితం: సహితం అనగా మేలు కోరుకునేది. సహితం అనేదానికి భావరూపమే సాహిత్యం, ఇదే అర్థం అన్వ యించుకుంటే కుంటే బాలసాహిత్యం అనగా బాలలకు మేలును చేకూర్చేవే బాల సాహిత్య ప్రక్రియలు అని చెప్పుకుందాం.

బాలసాహిత్యం ఎందుకు? దీని ప్రాముఖ్యత ఏమిటి? అనే ప్రశ్నలకు ముందుగా తెలుసుకోదగిన విషయం ఏమంటే బాలలు విరిసే మొగ్గలు, వికసించే పుష్పాలు, మొలకెత్తే విత్తనాలు, చిగురించే పత్రాలు, బాలలు జాతికి పునాదులు, భవిష్యత్తుకు అందాల మేడలు, రేపటి సిరి సంపదలు. ఈ చిరు మొగ్గలు అయిన బాలలను సరిగా చూసుకోకపోతే ఈ మొగ్గలు సరిగా వికసించకపోతే, అన్ని విధాలుగా ఆలనా పాలనా లేక పోతే రాబోయే తరం ఎలా ఉంటుందో ఆలోచించవలసిన అవసరం మన అందరి మీద ఉంది. అందుకే బాలల గురించి తీసుకోవలసిన గురుతర బాధ్యత నేటితరం పెద్దలపై ఉంది.

బాలల గురించి కొందరు పెద్దలు చెప్పిన మాటలు:


1. పిల్లల గురించి చెప్పే కథలు వాళ్లంతట వాళ్లే చదువుకో గలగాలి. - ఇల్లెందుల సరస్వతి దేవి.
2. జీవితంలో వ్యక్తిత్వ వికాసం సమాజాన్ని చైతన్యవంతం చేస్తుంది. - జీడిగుంట సీతారామమూర్తి.
3. క్రౌర్యం, మోసం మొదలైనవి జంతువుల పరం చేసి బాలల కథలలో నింపాలి. - ఏడిద కామేశ్వరరావు.
4. నేటి బాలలకు చక్కని మాట, పాట, ఆట నేర్పితే రేపటి సమాజానికి ఉపయుక్తమైన పౌరులుగా తీర్చిదిద్దబడతారు. - తాళ్లపూడి వెంకటరమణ.
5. పిల్లలని వెక్కిరించడం మొదలు పెద్దలని భరతం పట్టించడం వరకు ప్రాచీన గేయ వాఙ్మయం సృష్టించింది. - గాలి ప్రభావతి.
6. కాకమ్మ, పేదరాశి పెద్దమ్మ కథలు వల్లి చడం కంటే జీవితంలో వారికి ఉపయోగ పడే అనేక విషయాలను కొంత వినోదంతో జోడించి, ఆనందాన్ని కలిగించేటట్లు రాయాలి. - మాల కొండయ్య.
7. బాల సాహిత్యం అంటే పిల్లలకు కథలు పాటలు రాస్తే చాలదు. బాలల సంఘాలు స్థాపించి ఉద్యమంగా నడిపించి బాలలను ఆదర్శ పౌరులుగా తీర్చిదిద్దాలి. - కవుల ఆంజనేయ శర్మ.
8. చెయ్యి తిరిగిన రచయితలు తప్ప ఇతరులు బాలసాహిత్యాన్ని సృష్టించలేరు. బాలలకోసమే కదా అని కొందరు ఏదో రాస్తున్నారు కానీ పిల్లల కోసం రాసింది సారా భూతంగా అందాలన్న విషయం కొందరికి తట్టడం లేదు. - డాక్టర్ అంతటి నరసింహం.

*- బాలప్రియ బెహరా ఉమామహేశ్వర రావు*

## కొత్తపుస్తకం సప్తశతి ఆవిష్కరణ

220 పేజీల కొత్తపుస్తకం సప్తశతి 700 సప్తపది కవితలతో ప్రచురింపబడింది. 11-1-2025 నాడుహైదరాబాదు లో ఓ కార్యక్రమంలో ఘనంగా ఆవిష్కరించబడినది. ఈ పుస్తకం వెల రూ 250/-. ఈ పుస్తకంలో మన శిష్టకరణాల కవులు 12 మందివి కూడా మొత్తం 36 సప్తపది కవితలు ఈ సంకలనంలో ప్రచురింపబడ్డాయి.

పుస్తకంలోని సప్తపది నెంబరు, పేజి నెంబరు తో మన కవులపేర్లు దిగువ ఇవ్వబడ్డాయి.




- రామతాత: సప్తపది 21 (Page 42), 343 (Page 122)
- కోటమహంతి వెంకటరావు: 25 (Page 43)
- కరకవలస భాస్కరరాజు: 42 (Page 47), 65 (Page 53), 659 (Page 201)
- డి రమాసత్యాదేవి: 79 (Page 56), 227 (Page 93), 385 (Page 128), 385 (Page 128)
- బగ్గాం సోమేశ్వరరావు: 112 (Page 64), 635 (Page 195)
- డబ్బీరు ప్రభాకర్: 133 (Page 70), 165 (Page 78), 256 (Page 100), 665 (Page 203), 677 (Page 206)
- కుప్పిలిరాజేశ్వరి: 63 (Page 52), 553 (Page 175)
- ఉరిటి లక్ష్మణరావు: 137 (Page 71)
- ఉదండ్రావు రమణబాబు: 151 (Page 74), 327 (Page 118), 391 (Page 134), 470 (Page 154), 652 (Page 199)
- బలివాడ వేణుగోపాలరావు: 190 (Page 84), 608 (Page 188), 697 (Page 211)
- కోపెరా: 230 (Page 94), 332 (Page 119), 357 (Page 126), 410 (Page 139), 557 (Page 176)
- సదాశివుని లక్ష్మణరావు: 238 (Page 96), 647 (Page 198)
- బెహరా నాగభూషణరావు: 250 (Page 99), 674 (Page 205)

వీరికి అభినందనలు తెలియజేద్దాం.

*- సదాశివుని లక్ష్మణరావు, విశాఖపట్నం*

## శ్రీ శివ్వం రాధాకృష్ణ సన్మానం

శ్రీ బలివాడ సత్యారావు గారు శ్రీ శివ్వం మల్లిఖార్జున రాధాకృష్ణ, అసిస్టెంటు కంట్రోలర్ లీగల్ మెట్రాలజీ, (బరువులు & కొలతల శాఖ) ని ఆయన కార్యాలయంలో సత్కరించారు.



## సప్తశతి సంకలన ప్రతి అందుకుంటున్న రామతాత



సహృదయ సాహితి అధ్యక్షులు, శ్రీ శేఖరమంత్రి ప్రభాకర్ మరియు వారి ధర్మపత్ని శ్రీమతి తరిణీలత గార్ల చేతులమీదుగా అందుకున్న, నా సప్తశతి సంకలన ప్రతి!

స్ఫూర్తి దాయక మూర్తి త్రయం... శ్రీ సుధామ గారికి, విహారి గారికి, శాంతమూర్తి గారికి నా హృదయపూర్వక, కృతజ్ఞతాభివందనములు!

*- పట్నాయకుని రామకృష్ణారావు*

# సౌభ్రాతృత్వ పుట – కలం స్నేహితులు

## ఆధునిక తెలుగు సాహిత్యంలో 'మత సామరస్యం

ఆధునిక తెలుగు సాహిత్యంలో మతసామరస్యాన్ని ప్రతిబింబించే రచనలు కోకొల్లలు.విభిన్న సాహితీ ప్రక్రియలు ఈ సృజనాత్మక భావాలను చైతన్య స్వరాలుగా వెదజల్లడానికి తెలుగునాట కంకణం కట్టుకున్నాయి.వీటిలో కథ,గేయం, గీతం, పద్యం, వచన కవిత, మినీకవిత వంటి రచనాప్రక్రియలు తమ వంతు పాత్రను చాలా సమర్థ వంతంగా పోషిస్తూ వస్తున్నాయి.ఈ వ్యాస పరంపరలో ఆధునిక వచన సాహిత్యం గురజాడ అప్పారావు రచనలతో ఊపిరిపోసుకుంది.వ్యవహారిక భాషకు పట్టం కట్టి,గిడుగు పిడుగు రామమూర్తి పంతులుగారితో కలిసి విప్లవాత్మకమైన మార్పులను తీసుకొచ్చాడు గురజాడ.బరంపురంలో జరిగిన సర్వమత సహపంక్తి భోజనాల ప్రభావంతో 'ముత్యాల సరాలు' అనే మాత్రా చందస్సును ప్రవేశపెట్టి కవితా రచనకు శ్రీకారం చుట్టాడు. ఆధునిక వచన సాహిత్యాన్ని వేగుచుక్కై మత సామరస్యాన్ని ప్రతిఫలింపజేయడంలో సంఘ సంస్కరణోద్యమానికి మూలపురుషుడయ్యాడు గురజాడ.

"మీ పేరేమిటి?" కథలో భిన్న మతస్థుల సంఘర్షణతో తలెత్తిన వివాదం, గుండం తొక్కే మిషతో జరిగిన రచ్చ మధ్యలో, అప్రయత్నంగా ఊడిపడిన నాంచారమ్మ తెగువ గొప్ప చైతన్యానికి ప్రతీక. పలు తెగల మధ్య జరుగుతున్న మత వివాదానికి చరమగీతం పాడేలా చేసిందామె. రామనామం జపించే పీరు సాహెబు అగ్ని గుండంలోంచి 'అల్లా - రామ్' అంటూ నడిచిపోతాడు. గురజాడ మాటల్లో చెప్పాలంటే... "రాముడే కాదు... ఏ దేవుడుమీదైనా నిజమైన నమ్మకమన్నది ఏడిస్తే... ఒక గుండమే కాదు- అన్ని కష్టాలు తరించవచ్చు. " అంటాడు. ఈ కథలో గిరాజాడ ప్రబోధించినట్టుగా... ఏ మతాన్ని అవలంభించినా, ఏ దేవుణ్ణి ఆరాధించినా... మానవుడికి ఆత్మ సంకల్పం, వ్యక్తిగత విశ్వాసం అవసరమని బలంగా నొక్కి చెబుతాడు.

" శివుడూ, విష్ణూ... పేర్లే ఇనవుడు, బుద్ధుడు శివుడు కారాదా?" అన్న శాయన్న భుక్త పలుకులు సర్వమత సామరస్యానికి అద్దం పడతాయి." సంస్కర్త హృదయం" కథలో కూడా... " ఎంతటి విరుద్ధ మతమైనా... శాస్త్ర సమ్మతమేనని సమర్థించగల పండితుడు " అంటూ విశ్వనాధశాస్త్రిని దృష్టిలో పెట్టుకొని... ఈ మాటలు పాలికిస్తాడు గురజాడ.'భిన్న మతాల కలయిక సారం ఒక్కటే' అన్న అంతర్లీన ధ్వని వినిపిస్తుంది ఇందులో. కాబట్టే... గురజాడ విశ్వమానవ సౌభ్రాతృత్వాన్ని మత విశ్వాసంతో సగర్వంగా ఎలుగెత్తి చాటగలిగాడు.

మరో విశిష్టమైన కథా రచయిత సలీం రాసిన "రానీగారి కథలు" హిందూ - ముస్లిం సమైక్యతకి, మతసామరస్యానికి సజీవ దర్పణంగా నిలుస్తాయి.వీటిలో ... 'ఆరడుగుల నేల' కథ గొప్ప మానవతా విలువలకి పట్టం కట్టి, మతాతీతమైన అనుబంధానికి నిలువుటద్దంగా కనిపిస్తుంది.నిఖా జరిగే సమయానికి పెళ్లికూతురు వేరే హిందూ అబ్బాయిని ప్రేమించి, రక్షణ కోసం పోలీసు శాఖను ఆశ్రయించి, వివాహం జరపవలసిందిగా కోరుతుంది.దీనికి ససేమిరా అంగీకరించని ఇరువైపుల మత పెద్దలు... గొడవకి దిగి,రక్తపాతాన్ని సృష్టిస్తారు.నజీర్ రెహ్మాన్ అనే ముస్లిం సంఘ సంస్కర్త హిందూ యువతిని పెళ్లాడి... మతంకన్నా మానవత్వం గొప్పదని విశ్వసించి ఆదర్శనీయమైన జీవితాన్ని గడుపుతాడు. అలాంటివ్యక్తి కాలం చేశాక- స్మశానంలో అతని 'ఆరడుగుల నేల' చోటుని దక్కనీయకుండా... తమ మతాచారాలను కించపరిచాడనే ఉద్దేశ్యంతో వెలివేస్తారు. గత్యంతరంలేని పరిస్థితుల్లో బెస్తవాళ్లు తమ పూరిగుడిసెల మధ్య అతనికి సమాధి కట్టించి, ఖనన సంస్కారాలు పూర్తిచెయ్యడం తో కథ ముగుస్తుంది. ఈ కథతోపాటు గేయ కవిత్వం కూడా ఒక ప్రత్యేకమైన గుర్తింపును కలిగివుంది. ఈ ఒడుపును గురజాడ చాలా సమర్థవంతంగా అందిపుచ్చుకున్నాడు.'దేశభక్తి' గేయంలో ఓచోట గురజాడ ఇలా చెబుతాడు." మతం వేరైతేను ఏమోయి / మనసులొకటై మనుషులుంటే" అని అనడంలో... మతాలు వేరైనా మనసులు కలిసిన మనుషులే ముఖ్యం అని చాటిచెబుతాడు. మతానికన్నా మనసుకే అధిక ప్రాధాన్యతను ఇవ్వడం ఇక్కడ గమనార్హం.

" మతములన్నియు మాసిపోవును / జ్ఞానమొక్కటి నిలిచి వెలుగును " అంటాడు. ఇక్కడ మతంకంటే జ్ఞానానికే పెద్దపీట వేస్తాడు గురజాడ. అన్ని మతాలకు మూలం జ్ఞానం అనే ఇంగితజ్ఞానాన్ని లోకానికి సందేశ రూపంలో అందిస్తాడు.

ఇలాంటి కోవకి చెందిన జాతీయ సమైక్యతా గీతమొకటి బోయి భీమన్న కలం నుంచి జాలువారింది.

"ఏది హిందూ ఏది ముస్లిం ఏది క్రైస్తవము? / ఎల్ల మతముల సారమొక్కటే / హృదయమే మతము " అనే సందేశాత్మక గీతం మతసామరస్యం యొక్క ఆవశ్యకతను సాహితీ లోకానికి చాటిచెబుతుంది. పద్యం హృద్యమైన భావ సందేశాన్ని అందిస్తుంది. ఈ అనుభవాన్ని చాలా దూరదృష్టితో కవి రాయప్రోలు సుబ్బారావుగారు ఒకచోట గాఢాభివ్యక్తితో వ్యక్తీకరిస్తాడు.

"అర్చకులెల్ల మందిరమునందు సమాహితమైన వేళ ప్రేమార్చి రగిల్చి యీ మత మతాంతర వైరము లెల్ల కాల్చి చల్లార్చితివేని శంఖరవ మందె సమాజుల పిల్పి మేళమై పేర్చి వినంబడున్ పిదప ప్రేమనే నిర్గుణమందు రందరున్ " అంటూ మత వైరములను లేకుండా చేసి, ప్రేమను అందరిలోనూ వ్యాపించేట్లు చేయాలని కవి రాయప్రోలు సుబ్బారావుగారి ఉవాచ. దీనికి కారణం ఆధునిక కవులు ఈ మత కల్లోలాలను ప్రత్యక్ష్యంగా చూసినవాళ్లున్నారు.అనుభవించినవాళ్ళూ ఉన్నారు. ఈ వేదనను మత సామరస్య పూర్వకంగా పరిష్కరించుకోవాలని ఆరాటపడుతున్నాడు కవి.

సుమన్ అనే ఆధునిక కవి పలుకుల్లో చెప్పాలంటే... " హిందూ ముస్లిం సోదర /బాంధవ్యము మంటగలిపి, బలిమిన్ కలిమిన్ / కొందరు ముష్కరులెప్పుడూ / సంధింతురు పగల సెగలు సత్యము సుమనా" అంటూ వాపోతాడు కవి. మతపరమైన విధ్వంసానికి కొందరు ముష్కరులు ఏ విధంగా కారణభూతులవుతున్నారో నిరూపించే పద్యం ఇది.

వచన కవిత్వం విషయానికొస్తే సర్వజన సమ్మతమైనదిగా కనిపిస్తుంది. అందుకే బాలసాహిత్యాన్ని సృజిస్తూ దేవులపల్లి కృష్ణశాస్త్రి ఒకచోట తన అంతరంగాన్ని ఇలా బయటపెడతారు. " మతమన్నది నా కంటికి మసకైతే / మతమన్నది నీ మనసుకి మచ్చయితే /మతం వద్దు గితం వద్దు / మాయా మర్మం వద్దు /ద్వేషాలు, రోషాలు తెచ్చేదే మతమైతే / కలహాలు కక్షలు కలిగించేదే మతమైతే / మతం వద్దు గతం వద్దు/ మారణహోమం వద్దు " అంటూ కష్టాలు కొనితెచ్చే మతాన్ని నిలువెల్లా ఈసడిస్తూ నిర్మొహమాటంగా తన అభిప్రాయ ప్రకటనను వెలిబుచ్చుతారు కవి.

ఎల్లోరా అనే మరొక కవి వర్తమాన సామాజిక ప్రపంచాన్ని కళ్ళకు కట్టించే ప్రయత్నం చేస్తాడు. " ఈ నా ధరిత్రీ వదనాన్ని వికృతం చేసే / భరతజాతి మనుగడను కకావికలు చేసే/ అవి వేకులు స్వార్ధపరులు అసంతృప్తి మతపిచ్చితో / తమని తాము బంధించుకొన్న సూత్రాలలోంచి / మూఢ నమ్మకాల లోంచి బయటపడలేని నిస్సహాయ జీవులు " అని మతమౌఢ్యులను చూసి జాలిపడుతూ... "అన్ని మతాల సారాన్ని ప్రవహించడం తప్ప / స్వార్ధం ఎరుగని జీవనదుల్లా ఉప్పొంగుతాను " అంటూ సర్వమత సామరస్యాన్ని బోధిస్తాడు ఎల్లోరా.

మతాన్ని గురించి, సర్వమత సామరస్యాన్ని గురించి మహాకవి శ్రీశ్రీ ఇలా ఉపదేశిస్తాడు. " మతము ఎన్నియు దైవ సమ్మతములగును / మతములన దైవపూజకు మార్గములగు / అన్నీమతముల యందున ననుసరించు / దగిన నీతులు గలవు వందల కొలది " అంటూ సర్వమతాల నీతి అంతస్సారాన్ని గ్రహించి నిజాన్ని తెలుసుకోవాలంటాడు. నీతిని బోధించే మతాన్ని ఆచరించాల్సిన జ్ఞానబోధ చేస్తాడు.

మినీ కవితల ప్రస్థానంలోనూ అనేక హృదయావిష్కరణలు కనిపిస్తాయి. ఇలా 'ఆధునిక తెలుగు సాహిత్యంలో మత సామరస్యం'పై పలు రచనలు వెలుగు చూసి, మానవాళి అభ్యున్నతికి, పురోగతికి, మానసిక వికాసానికి దారితీశాయి.ఈ ముందుచూపు భావితరాలకు మత ప్రమేయం లేని రాజ్య వ్యవస్థను పతిష్టపరిచి విశ్వమానవ దృష్టిని ఏకత్వంతో ప్రసాదిస్తుందని ఆశిద్దాం

*- మానాపురం రాజా చంద్రశేఖర్*

# మీ మాట

## ఈ నెల పత్రిక చాలా చాలా బాగుంది

Sir namasthe

చరిత్ర తెలిపే అంశాలతో ఈ నెల పత్రిక చాలా చాలా బాగుంది.

ధన్యవాదాలు. ఎక్కువ సన్మానాలు పొందాను.

పంపాను.

కానీ ఎక్కడా కుదమ తిరుమలరావు లేదు.

నూతన సంవత్సర శుభాకాంక్షలు కవిత ఐనా ఉంటుందని ఆశించాను.

ఐతే Place చాలకపోయి ఉండవచ్చు.

తర్వాత వీలైతే పబ్లిష్ చేయగలరు

లేకపోయినా పరవాలేదు

*- కుదుమ తిరుమల రావు*

## 36 పేజీలు కూర్పు బాగుంది

శుభ శుభోదయ

మీ సంపాదకత్వంలో శిష్టకరణ లేఖ...36పేజీలు అన్ని విషయాలతో ఆద్యంతం కూర్పు బాగుంది.

దిన..దినాభివృద్ధి గా ముందుకు సాగుతున్న లేఖ...

మీ అందరి కృషికి నిదర్శనం.

అభినందనలుతో...

*మీ గౌరిప్రసాదరావు*

# వ్యవస్థాపక సీమ

## లీగ్ బహుమతులను స్పాన్సర్ చేసిన AMMA కో-ఆప్ సొసైటీ

**అమరావతి AMMA కో-ఆపరేటివ్ సొసైటీ (ఆది స్వరూప్ గ్రూప్) వైజాగ్‌లో అగర్వాల్ ప్రీమియర్ లీగ్‌లో, రూ. విజేతకు 51.000/- మరియు రన్నరప్‌కు రూ.31,000/- స్పాన్సర్ చేసింది.**




*వాణిజ్య ప్రకటన*

### ఆది స్వరూప్ గ్రూప్‌లో ఉద్యోగ అవకాశాలు

